ANDHRA BHOOMI Phone: Editorial — 74881 Office — 72244
SECUNDERABAD ANDHRA PRADESH

Largest Circulated Telugu Daily Published From The Capital

ఉదయం * * Regd. A-309

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

111373

నంపుటి 6 : సంచిక 122 ★ సికిందరాబాద్ 4-2-1966 శుక్రవారం ☆ 6 పేజీలు : 8 పైసలు

అంధ్రభూమి ప్రకటనరేట్లు

క్లాజియల్ 242 సెం.మీ. వరకు సెం.మీ. 1కి	1-60
కాంట్రాక్టు 250 సెం.మీ 12 నెలలకు ...	1-20
కంపెనీ సెంట్రల్ కొరకు నోటీసులు సెం.మీ ...	2-40
కంపెనీ అధికారోపన్యాసాలు సెం.మీ. ...	1-60

వివరాలకు
అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి"
సికిందరాబాద్ (ఆం. ప్ర.)

అంధ్రభూమి చందా రేట్లు

	ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
	రు	రు	రు
సంవత్సరానికి	33-00	33-00	40-00
అర సంవత్సరానికి	16-50	17-50	21-00
మూడు నెలలకు	8-25	9-25	11-00
ఒక నెలకు	2-75	—	—

కేంద్రం నుండి గ్రాంటు లభిస్తేనే రాష్ట్ర ఉద్యోగులకు సహాయం

ఢిల్లీచర్చలలో ఏవిషయం తేలలేదని

జాగరూకతలోనే మతిమరుపు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 3 (పి.టి.ఐ)
మదాపింగ్‌ను భాట్మండూ మండి న్యూఢిల్లీకి తిమకురావడానికి పోలీసు అధికారులు ఎన్నో జాగ్రత్తలు వహించారు.

కాని విమానం టిక్కెట్టు, ఎగేజ్ టిటిలు వెంటతెచ్చుకోవడం మాత్రం మరచిపోయారు విమానం కదలి ఎగరడానికి సిద్ధంగా ఉన్నప్పుడు భారత రాయబార కార్యాలయోద్యోగి ఒకాయన ఈ విషయం తెలుసుకొన్నారు.

కేంద్రోద్యోగుల కరువుభత్యంపై నేడే ప్రకటన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 3 (పిటిఐ)
కేంద్ర ప్రభుత్వోద్యోగులకు కరువుభత్యం హెచ్చిస్తూ రేపు ప్రకటన వెలువడే సూచనలు కానవస్తున్నాయి

హెచ్చింపు 1966 డిసెంబరు 1 నుండి అమలుకు వస్తుంది. కోటి మంది కేంద్ర ప్రభుత్వోద్యోగులలో 25 లక్షల మందికి మాత్రమే ఈ హెచ్చింపువల్ల ఉపయోగం ఉంటుంది

ముఖ్యమంత్రి ప్రకటన

తక్కువ ధరలకు సరుకుల సరఫరా ఏర్పాట్లు చేయడానికి ఇప్పటికీ సిద్ధమేనని వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఫిబ్రవరి 3

రాష్ట్రప్రభుత్వానికి చెందిన తక్కువ వేతనాలుగల ఉద్యోగులు రెండవ తాత్కాలిక సహాయాన్ని కోరుతూ పెట్టుకున్న అభ్యర్థనపై ప్రభుత్వం పరిశీలన సాగిస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ ప్రకటించారు

ముఖ్యమంత్రి ఢిల్లీ నుండి నేడే తిరిగి ముఖ్యమంత్రులు రాష్ట్రోద్యోగుల జీవన వ్యయం పెరుగుదలను అరికట్టడానికి వచ్చారు

ఎన్. జి. వోల అభ్యర్థనను సంపూర్ణంగా అంగీకరించినట్లయితే నాలుగవ ప్రణాళికలో అధిక జీతాలు కల్పించడానికి ప్రత్యేకించిన కేటాయింపు సొంతం 8 కోట్ల రూపాయలు ఇప్పుడే ఖర్చు పెట్టవలసి ఉంటుందని ఆయన పత్రికా విలేకరులతో ఈ ఉదయం మాట్లాడుతూ అన్నారు.

నాలుగవప్రణాళిక కాలంలో మళ్ళీ హెచ్చింపును కోరరన్నపోమి ఏమీలేదు. ప్రస్తుతదశలో ప్రభుత్వం ఆర్థికంగా క్లిష్టత చెందుకొంటున్నది అని ఆయన అన్నారు

ఢిల్లీలో కాను, ఇతర రాష్ట్రాల వ్యయం పెరుగుదలను అరికట్టడానికి గాను ఇతోధిక సహాయంకోసం కేంద్ర ఆర్థికమంత్రితో జరిపినచర్చలవల్ల ఇదమిత్థమైన ఫలితమేదీకలుగలేదని ఆయన అన్నారు.

రాష్ట్రాల అభ్యర్థనను పరిశీలించడానికి మాత్రం కేంద్రం అంగీకరించింది. కానిస్వయంగా కేంద్రప్రభుత్వమేఇప్పుడు

(మిగతా 6వ పేజీలో)

కేరళలో ఉద్రిక్తత తగ్గుదల

(తిరువేంద్రం, ఫిబ్రవరి 3 పిటిఐ)
మూడురోజులపాటు విద్యార్థులప్రదర్శనలతో కల్లోలమైన కేరళరాష్ట్రంలో ఈరోజు ఉద్రిక్తత చల్లపడినట్టు కనిపించినది.

సాయంత్రం 6 గంటలవరకు వివిధ ప్రాంతాలనుండి వచ్చినవార్తల ప్రకారం పరిస్థితులు ప్రశాంతంగానే ఉన్నాయి. బ్రేయిన్లు, బస్సులు మామూలుగా నడుస్తున్నాయి.

వివిధ పట్టణాలలో ప్రభుత్వ కార్యాలయాల వద్ద పికెటింగ్ చేసిన 674 మంది అతివాద కమ్యూనిస్టు కార్యకర్తలను పోలీసులు ఆయా ప్రాంతాలనుండి తొలగించి. మరోచోటికి తీసుకువెళ్ళి వదలివేసారు.

బస్సులపై రాళ్ళు విసరడం వంటి సంఘటనలు రెండుమూడు మూత్రమే జరిగినట్టు వార్తలు వచ్చాయి. ఏనేళాలి కిట్ లో విద్యార్థులురాళ్ళు రువ్వగా ఒక హెడ్ కానిస్టేబుల్ కు తీవ్రంగా గాయాలు తగిలాయి.

రేపటినుండి అందోళనను నిలుపుదల చేస్తున్నట్టు కేరళ కాంగ్రెస్ ప్రకటించినది. ఐతే ఉద్యమాన్ని కొనసాగించడానికి నిశ్చయించినట్టు కేరళ సమర సమితి ప్రకటించినది.

కేరళ ప్రజలపరిస్థితులను కేంద్రంగమనించినదని పరిష్కారమార్గాలు అలోచిస్తున్నామని అందువల్ల ఉద్యమాలను విరమించవలసిన కేంద్ర మంత్రి శ్రీ వన్నంవల్లి గోవిందమీనన్ నేడు రేడియోలో ప్రసంగిస్తూ విజ్ఞప్తి చేసారు.

న్యూయార్క్ ప్రత్తి

న్యూయార్క్, ఫిబ్రవరి 3
ప్రారంభ ధర 36-65
ముగింపు ధర:

జైలులోని దొంగను విడిపించడానికి అణ్వస్త్రాలు?

లండన్, ఫిబ్రవరి 3 యు ఎన్ ఐ డి. పి ఏ)
డర్హామ్ జైలులోఉన్న ఒక పేరు మోసిన గజదొంగను విడిపించడంకోసం అతడి అనుచరులు చిన్నపాటి అణ్వాయుధాలను ప్రయోగించడానికి సిద్ధపడుతున్నారు

1963 ఆగస్టులో బ్రేయిన్ నుండి 2 500,000 పౌండ్ల ధనాన్ని దోపిడి చేసిన ముగ్గురు గజదొంగలు ఈ జైలులో ఉన్నారు ఇందులో ముఖ్యుడు డగ్లస్ గార్డన్ గూడీ గూడీని విడిపించడంకోసం అతడి అనుచరులు టాంకులు బాంబులు,ఇంకా చిన్నపాటి అణ్వాస్త్రాలు కూడావాడటానికి సిద్ధంగా ఉన్నారని డర్హామ్ పోలీసు అధికారి ఎ. ఎ. మూయర్ ప్రకటించారు.

ప్రెసిడెంట్ జాన్సన్‌తో బి. కె. నెహ్రూ చర్చలు

వాషింగ్టన్, ఫిబ్రవరి 3 (ఎ పి.)
భారత రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ నిన్న ప్రెసిడెంట్ జాన్సన్‌మ కలుసుకొని "వివిధ విషయాలపై" గంటకు పైగా చర్చలు జరిపారు

నవానగర్ జామ్‌సాహెబ్ మరణం

జామ్‌నగర్ ఫిబ్రవరి 3 (పి టి ఐ)
పూర్వపు సౌరాష్ట్ర మాజీ రాజప్రముఖుల్ నవానగర్ జామ్ సాహెబ్ నేటి తెల్లవారుజామున మరణించారు. ఆయన వయస్సు 70 సంవత్సరాలు.

హృద్రోగంతోను, మధుమేహవ్యాధితోను గత కొంతకాలంగా బాధపడుతున్న జామ్‌సాహెబ్ నిన్న మాత్రం కులాసాగానే ఉన్నారు. తమ భవనంలో ఆయన కేంద్ర మంత్రులు శ్రీయుతులు మసుభాయ్‌పా జైసుఖ్‌లాల్ హాథీలను కలుసుకొని మాట్లాడారు

కాస్కెంట్ ఒప్పందాన్నిగురించి ఆయన వారిని పెక్కు ప్రశ్నలడిగారు.

జామ్‌సాహెబ్‌కు సైనిక లాంఛనాలతో నేటి సాయంత్రం అంత్యక్రియలు జరిగాయి సమారు లక్షమంది ప్రజలు అంత్యక్రియలకు హాజరైనారు.

జామ్‌సాహెబ్ ఏకైక కుమారుడైన యువరాజ్ శ్రీ శత్రుశల్యవింహాజీని నూతన జామ్‌సాహెబ్‌గా నేటి మధ్యాహ్నం ప్రకటించారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, ఉపరాష్ట్రపతి జాకీర్ హుసేన్ జామ్‌సాహెబ్ మృతిపట్ల సంతాపం ప్రకటించారు.

దురాక్రమణ చర్యల పట్ల పెకింగ్‌కు ఇండియా హెచ్చరిక

న్యూఢిల్లీ ఫిబ్రవరి 3 (పి టి ఐ)
భారత—చైనా సరిహద్దులలోని పశ్చిమ మధ్య తూర్పు రంగాలలో ఇటీవల "నిష్కారణంగా దురాక్రమణ చర్యలకు" తలపడడం పట్ల పెకింగ్ ప్రభుత్వాన్ని ఇండియా హెచ్చరించింది

న్యూఢిల్లీలోని చైనా రాయబార కార్యాలయానికి నిన్న అందజేసిన లేఖలో పై విధంగా హెచ్చరించడం జరిగింది.

సరిహద్దులలోని పశ్చిమ రంగంలో గత డిసెంబరు 11వ తేదీ నుండి జనవరి 15వ తేదీవరకూ చైనా సైనికులు పరిపాటుగా భారత భూభాగంలోకి చొచ్చుకు వచ్చిన సంఘటనలను ఈలేఖలో ఉదహరించారు. దురాక్రమణ పూరితమైన ఇటువంటి కార్యకలాపాలకు స్వస్తి చెప్పాలని ఇండియా కోరింది

ఈ విధంగా పదేపదే చొచ్చుకు రావడం సరిహద్దులలో ఉద్రిక్త పరిస్థితిని కొనసాగించడం ఇరు దేశాల మధ్య సంబంధాలను మరింత విషమింపచేయడానికేనని ఇండియా ఈ లేఖలో పేర్కొన్నది

ఇరవై కిలోమీటర్ల ప్రాంతానికి విస్తరించి ఉన్న నిన్నైసిక మండలంలో నిరంతరం సైనిక సంచలనం కొనసాగినదనీ దౌలత్ బేగ్ ఓల్డీ జిల్లావద్ద రోడ్లు కలిపే చోట్లకల భారత గస్తీ చౌకీలకు ఎదురుగా బలవత్తరమైన రెండు కొత్త చౌకీలను నెలకొల్పి విస్తృత పరచడానికి చైనా సైనికులు పాల్పడ్డారనికూడా ఇండియా ఈ లేఖలో పేర్కొన్నది.

సావర్కార్ ఆరోగ్యం విషమించినస్థితి

బొంబాయి ఫిబ్రవరి 3 (యు.ఎన్.ఐ)
వినాయక్ దామోదర్ సావర్కార్ ఆరోగ్య పరిస్థితి నేడు మరింత విషమించింది. గత వారంరోజులనుండి ఆయన అస్వస్థతగా ఉన్నారు. ద్రవాహారాన్ని కూడా హరించుకోలేక పోవడంతో ఆయన పరిస్థితి నేడు మరింత విషమించినది. ఆయన "టి కూడా తీసుకోలేదు. నేడు వెగలు ఒక్క గ్లాసు మంచి నీళ్ళు మాత్రం త్రాగాగు.

చంద్రమండలంపై 'లూనా-9' నెమ్మదిగా దిగినట్టు ప్రకటన

మాస్కో, ఫిబ్రవరి 3
సోవియట్ వ్యోమ నౌక "లూనా-9" చంద్రమండలంపై నెమ్మదిగాదిగగలిగినట్టు మాస్కో రేడియో ప్రకటించినది.

భారత కాలమానం ప్రకారం గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత 'లూనా-9' చంద్రమండలంపై దిగినది

చరిత్రాత్మకమైన ఈ విజయంతో రోదసీ విజ్ఞానంలో రష్యా మరో అడుగు ముందుకు వేసింది

చంద్రమండలంపై దిగిన తర్వాత కూడా "లూనా-9" నుండి సంకేతాలు వస్తునే ఉన్నవని మాస్కో రేడియో తెలియజేసింది

టెలికమ్యూనికేషన్ల పునరుద్ధరణ

న్యూఢిల్లీ ఫిబ్రవరి 3
లాహోర్ ప్రాంతంలో భారత పాకిస్తాన్ దేశాల మధ్య టెలికమ్యూనికేషన్లను త్వరలో పునరుద్ధరించవచ్చునని తెలుస్తున్నది.

విశ్వవిద్యాలయాల సవరణ బిల్లులకు గవర్నర్ ఆమోదం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఫిబ్రవరి 3

రాష్ట్ర ఉభయ శాసనసభలు ఆమోదించిన మూడు విశ్వవిద్యాలయాల చట్టాల సవరణ బిల్లులకు గవర్నర్ ఆమోదంలభించిందని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ ప్రకటించారు.

ఫిబ్రవరి 14వ తేదీన ప్రారంభం కానున్న శాసనసభా సమావేళాల్లో అధికారభాషా బిల్లును చర్చించడం సాధ్యం కాకపోవచ్చునని ఆయన చెప్పారు.

ఏడురోజులు మాత్రమే జరిగే ఈ సమావేశాల్లో వ్యవసాయ మార్కెట్ బిల్లు, షాప్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ బిల్లు సహకార సంఘాల బిల్లు చర్చకు వస్తాయి. దేవాదాయ, ధర్మదాయాల బిల్లు వర్షాకాల సమావేశంలోమాత్రమే చర్చించడం జరుగుతుందనికూడా ముఖ్యమంత్రి తెలియజేశారు.

వారణాసిలో విద్యార్థులు పోలీసుల మధ్యఘర్షణ

కొందరు అధ్యాపకులతోసహా 43 మందికిపైగా గాయాలు: స్నాతకోత్సవం రద్దు

వారణాసి ఫిబ్రవరి 3 (పి.టి.ఐ.)
విద్యార్థులకు, పోలీసులకు మధ్య నేడిక్కడ సంభవించిన ఘర్షణలో అధమం 12మంది విద్యార్థులు, 31 మంది పోలీసులు గాయపడ్డారు.

బనారస్ హిందూవిశ్వవిద్యాలయానికిచెందిన విద్యార్థి మృతికి కారణమైన ప్రమాదాన్ని పురస్కరించుకొనిఘర్షణ చెలరేగింది.

ఆ విద్యార్థి పోలీసు ట్రక్కు క్రింద పడి మరణించినట్టు చెబుతున్నారు.

బనారస్ హిందూ విశ్వవిద్యాలయ స్వర్ణోత్సవాల సందర్భంగా రేపు ప్రత్యేక స్నాతకోత్సవం జరుగవలసి ఉన్నది. రాష్ట్రపతి రాధాకృష్ణన్ స్నాతకోన్యాసంఇచ్చి, గౌరవపట్టా స్వీకరించడానికి ఇక్కడకు రావలసిఉన్నారు. రాష్ట్రపతిరాక సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణగురించి స్థానికాధికారులు రిహార్సల్ చేస్తున్నసమయంలో సైరెన్ పై వస్తున్న ఇద్దరు విద్యార్థులను సైరెన్ ఆపాలన్నట్టు చెబుతున్నారు అందులో ఒక విద్యార్థి గాయపడ్డాడు. పోలీసు ట్రక్కు అతనిమీదుగా పోయి నందువల్ల అతను మరణించాడని చెబుతున్నారు.

అల్లరులు దృష్ట్యా స్నాతకోత్సవాన్ని నిరవధికంగా వాయిదా వేసారు.

ప్రమాదం సంభవించినతర్వాత విద్యార్థులు పోలీసు ట్రక్కును నిలవేసి, అందులో ఉన్న సిబ్బందిని చుట్టుముట్టారు. మర్షణలో 30 మంది పోలీసులు పోలీసు సూపరింటెండెంటుకు గాయాలు తగిలాయి. వారిలోకొందరు తీవ్రంగా గాయపడ్డారు.

ఈ లోగా యూనివర్సిటీ సింహద్వారం వద్ద అనేక మంది విద్యార్థులు గుమికూడారు. వారిని చెదరగొట్టడానికై పోలీసు దళం వచ్చింది విద్యార్థులు ద్వారం తలుపులను మూసివేశారు పోలీసులు తలుపులను నగలగొట్టి బలవంతంగా లోనికి ప్రవేశించడానికిపోలీసులుయత్నించారు అప్పుడు సంభవించిన మర్షణలో అధమం పన్నెండు మంది విద్యార్థులు గాయపడ్డారు.

కొందరు లెక్చరర్లుప్రొఫెసర్లుకూడా గాయపడినట్లు చెబుతున్నారు. యూనివర్సిటీ అస్పత్రి వారు వారికి కుడాగాయాలు తగిలాయి.

జిల్లామేజిస్ట్రేటు యూనివర్సిటీ అధికారులను కలుసుకొని, వారితో మాట్లాడిన తర్వాత యూనివర్సిటీ ఆవరణలోకి పోలీసులను ప్రవేశపెట్టడం జరిగింది.

యూనివర్సిటీ ఆవరణలో విద్యార్థులు ఉద్రేకపడుతున్నారు.

స్నాతకోత్సవం వాయిదా

విద్యార్థి స్మృతి ఫలితంగా ఏర్పడిన పరిస్థితి కారణంగా స్నాతకోత్సవాన్ని నిరవధికంగా వాయిదా వేసారు.

ఆంధ్రభూమి పాఠకులకు ప్రకటన

అన్ని వస్తువులతోపాటు పత్రికా ప్రచురణకు అవసరమైన ముడి పదార్థాల ధరలు కూడా హెచ్చినవి ముఖ్యంగా, విదేశాలనుండి దిగుమతి చేసుకొంటున్న న్యూస్ ప్రింట్ ధర ఆకాశాన్నంటుతున్నది ఫలితంగా పత్రికల ఉత్పత్తి వ్యయం విపరీతంగా అనుదినం పెరిగిపోతున్నది. ఈ పరిస్థితిలో అధిక వ్యయ భారాన్ని తట్టుకోవడానికిగాను "ఆంధ్రభూమి" విడిప్రతి వెలను ఒక్క పైసా పెంచాము.

ఈ నెల 1వ తేదీనుండి "ఆంధ్రభూమి" విడిప్రతి ఖరీదు 8 పైసలు ఆదివారం 10 పైసలు ఐతే గత నెలాఖరులోగా చందాదారులుగా చేరినవారికి మాత్రం ధర మార్పు వర్తించదు.

తప్పని సరియైన యీ స్వల్ప హెచ్చింపును పాఠకులు సహృదయతతో అర్థం చేసుకుని సహకరిస్తారని విశ్వసిస్తున్నాము.

చందా రేట్లు

	ఏజంటు ద్వారా రూ.	పోస్టు ద్వారా రూ.	విమానం ద్వారా రూ
ఒక నెలకు	2-75	—	—
మూడు నెలలకు	8-25	9-25	11-00
అర్ధ సంవత్సరానికి	16-50	17-50	21-00
సంవత్సరానికి	33-00	33-00	40-00

జనరల్ మేనేజర్
ఆంధ్రభూమి

తాష్కెంటు ఒప్పందం చెల్లనేరదని సుప్రీంకోర్టులో రిట్ దాఖలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3 యు ఎన్ ఐ
తాష్కెంటులో జరిగిన ఒప్పందంలో పాకిస్తాన్ కాశ్మీర్ ప్రాంతాలనుండి భారతదేశం తమ సైన్యాలను ఉపసంహరించాలని కోరుతున్న భాగాలను సంబంధించి నంతవరకు ఆ ఒప్పందాన్ని అమలుపరచడానికి ప్రభుత్వానికి అధికారం లేదని పేర్కొంటూ రిట్ దరఖాస్తును సుప్రీంకోర్టులో దాఖలు చేసారు

పాకిస్తాన్ సైన్యాలు ఆక్రమించిన ప్రాంతాలు జమ్మూ కాశ్మీర్ రాష్ట్రానికి చెందిన భూభాగమేనని అందువల్ల ఈ విషయం సుప్రీంకోర్టు అధికార పరిధిలోనికి వస్తుందని దరఖాస్తులో పేర్కొన్నారు. ఆ ప్రాంతాలలోని పౌరులకు పార్లమెంటు పార్లమెంటేతర చట్టాలతో హక్కులు మరియు అధికారాలు కల్పించడమే కాకుండా ఆ ప్రాంతాలను పాకిస్తాన్ ప్రభుత్వం 1963వ సంవత్సరంలో స్వాధీనపరచుకోవడం జరిగినదనీ, అయితే ఆ ప్రాంతాలు తమ ఆధీనంలో ఆ ప్రాంతాలను విముక్తి కల్పించాయనీ, అవి భారత ప్రభుత్వ ఆధీనంలో ఉన్నాయని దరఖాస్తులో చెప్పారు.

భారత ప్రభుత్వం కాని ప్రధాన మంత్రిగాని సుప్రీం అధికారులుగా భారత భూభాగాన్ని విదేశాలకు అప్పగించేయడానికి అధికారంలేదని దరఖాస్తులో చెప్పారు.

రిట్ దరఖాస్తు పై వచ్చే వారం విచారణ జరగవచ్చునని పి.టి.ఐ.విలేకరి తెలియ చేస్తున్నారు.

సిగరెట్ కాల్చే మీకు మా ధన్యవాదాలు

నాణ్యత గలదనీ, స్వదేశీ వస్తువనే అభిమానంతోనూ మీరు మా సిగరెట్ కాల్చడం ప్రారంభించారు. ఎంత ఒత్తిడి కలిగినా, ఎందరు నిరుత్సాహపరచినా, గర్వంతోనూ, స్థిర నిశ్చయంతోనూ మా సిగరెట్టునే సదా వాడుతూ వచ్చారు.

కృత్రిమ ప్రచారానికి మీరు వశులు కాలేదు. మన దేశంలోనే తయారయి, విదేశాలవని అపోహ కలిగించే సిగరెట్లు, అరేదు పెచ్చు అయినంత మాత్రాన శ్రేష్ఠమైనవి కానక్కర్లేదని మీరు గ్రహించారు. అంతే కాదు. మన దేశంలోనే నాణ్యమైన సిగరెట్లు ఉత్పత్తి చేయడానికి గల సాధన సంపత్తి — మనుషులు, ధనం వస్తు సామగ్రులు మనకు వున్నవని తెలుసుకోగలిగారు. ఈ స్వదేశీ సిగరెట్ల మూలంగా మనకు ఎంతో ముఖ్యమైన విదేశీ మారకం పొదుపు అవుతుందని కూడా మీరు గ్రహించారు.

ఆదర్శప్రాయులైన మీ మీదా, నానాటికీ మమ్ము అనుసరించేవారి మీదా శైశవావస్థలో వున్న స్వదేశీ సిగరెట్ పరిశ్రమ భవిష్యత్తు ఆధారపడుతుంది.

మీరు మరింత బాగా సేవ చేసి, స్వదేశీ పరిశ్రమాభివృద్ధికి తోడ్పడేటందుకు మేము ఎల్లప్పుడూ సంసిద్ధులమై వున్నాము.

గోల్డెన్ టబాకో కంపెనీ ప్రయివేట్ లిమిటెడ్-56.

భారత దేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

GT.61.TEL. Greens' Advtg.

పంచాంగం

శుక్రవారం - ఫిబ్రవరి 4

స్వస్తిశ్రీ చాంద్రమాన విశ్వావసు నామసంవత్సర మాఘశుక్ల చతుర్దశి రాత్రి గం 12-07 నిల వరకు తదు వరి పూర్ణిమ పునర్వసు రాత్రి గం 12-23 నిల వరకు తర్వాత పుష్యమి వర్జ్యం రాత్రి గం 7-53 నిల నుండి గం 9-23 నిల వరకు.

ఉదయము వ్యాపారసంబంధ విషయములకూ, సారస్వత కళారంగ సంబంధ విషయములకూ, క్రీడారంగ సంబంధ విషయములకూ, ప్రయాణములకూ శుభము.

మధ్యాహ్న సాయం సమయములు ఉద్యోగ ప్రయత్నములకూ, సైక్యు లేవన్‌కూ బహిరంగ సభలకూ, ప్రయాణములకూ శుభము.

వ్యాపారరంగం:- మూసెలు మూసెగింజలు ధర హెచ్చును. ప్రత్తి జనపనార ధర తగ్గును. వెండి బంగారములు స్టాకులు పేర్లు యథాతథముగా నుండును.

ఆంధ్ర భూమి

శుక్రవారం, 4 ఫిబ్రవరి 66

జరిపించవలసిన మూల చికిత్స

కేంద్రీ ఉద్యోగుల కరువు భత్యం హెచ్చింపు సమస్యను ఎలా ఎదుర్కోవాలో, ఎలా పరిష్కరించాలో, అనుసరించదగిన శాస్త్రీయ ఆర్థిక సూత్రాలేమిటో తెల్సుకోలేక కేంద్ర ప్రభుత్వం అయోమయంలో పడిందనేది స్పష్టమవుతున్నది. ఉద్యోగుల నుండి ఒత్తిడి వచ్చినప్పుడల్లా మొదట నిరాకరించడం, బింకం చూపడం, చివరకు మెత్తబడి భత్యాన్ని కొంచెం పెంచడం — యీ తతంగం పరిపాటి అయింది. ఆ పెంపుదలవల్ల ఉద్యోగులకు సంతృప్తి రాదు; ప్రభుత్వానికి ఖర్చు పెరుగుతుంది. తత్కారణంగా పన్నులు పెంచవలసి వస్తుంది. వాటిని భరించేది మొత్తం దేశప్రజలు. కరువు భత్యం ఎక్కువైనప్పుడల్లా జీవితావసర వస్తువులను వర్తకులు ఋణం ఆలస్యం లేకుండా పెంచివేస్తారు. భత్యం హెచ్చింపువల్ల కేంద్రఉద్యోగులకు ప్రయోజనం లేకుండా పోతుంది మరొక హెచ్చింపు కోసం ఆందోళన ప్రారంభమవుతుంది.

ఈ తతంగమంతా వెరసి ఒక విషమ చక్రంగా తయారైంది. దీనివల్ల నిజంగా లబ్ధి పొందుతున్నది వర్తక సంఘాలు.

జీవన వ్యయసూచి పదిపాయింట్లు పెరిగినప్పుడల్లా భత్యాన్ని పెంచడానికి లోగడ కేంద్రం అంగీకరించింది. క్రిందటి సంవత్సరానికి నేటికీ పది పాయింట్లకన్న ఎక్కువే పెరిగింది; కాబట్టి భత్యాన్ని పెంచాలని కేంద్ర ఉద్యోగులు పట్టుబట్టారు. నిరాకరించడం కేంద్రానికి కష్టం. అందువల్ల భత్యాన్ని పెంచడానికి అంగీకరించవలసి వచ్చింది. నేడో రేపో ప్రకటన రావచ్చును.

దీనికి అంతెక్కడ? ఈ పద్ధతి అనర్థదాయకమైనదని మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సరిగా గ్రహించారు. ఆయన వాదన అత్యంత సమంజసమైనది. తక్కిన రాష్ట్రాల ముఖ్యమంత్రులకూ, కేంద్రానికి నచ్చచెప్పగల్గారు. నిదానంగా నిష్పాక్షికంగా ఆలోచిస్తే, కేంద్ర సిబ్బందికూడా బ్రహ్మానంద రెడ్డిగారితో ఏకీభవించక తప్పదు.

వేతనాలను పెంచుకుంటూ పోవడంవల్ల సమస్య పరిష్కారం కాదు. జీవితావసర వస్తువుల ధరలను తగ్గించడానికి కఠినమైన చర్యలు తీసుకోవడమొక్కటే పరిష్కారమార్గం.

కేంద్ర సిబ్బందీ (రైల్వేలతో కలిపి) సుమారు యిరవై లక్షలమంది ఉంటారనిఅంచనా. దేశంలోని వివిధ వర్గాలలో వారిదొక వర్గం. వారికి సహాయం అందకూడదని ఎవరూ అనరు. అయితే—ఆ ఒక్క వర్గానికి సహాయం అందించి, వారికంటె ఎక్కువ బాధపడుతున్న తక్కిన వర్గాలను ఉపేక్షించడంవల్ల ఆర్థికంగా వచ్చే అనర్థాల గురించికూడా లోతుగా ఆలోచించాలి. అధిక ధరలనేవి అందరినీ సమానంగా బాధపెడుతున్నాయి. తక్కిన వారి సంగతేమిటి? కీలక స్థానంలో ఉన్న ఒక వర్గాన్ని ఆదుకుని తక్కినవారిని విస్మరిస్తే ఆర్థిక వ్యవస్థ మరింత అయోమయమవుతుంది. వివిధ రాష్ట్ర ప్రభుత్వాల సిబ్బందీ నాలుగు లక్షలదాకా ఉన్నారు. వ్యత్యాసం ఎక్కువవుతున్న కొద్దీ వారిలో అసంతృప్తి రాదా? ప్రయివేటు సంస్థలలోని ఉద్యోగుల బాధలను నివారించేవారెవరు?

ఎక్కువ కరెన్సీని చలామణిలోకి తెస్తున్న కొద్దీ ద్రవ్యోల్బణం హెచ్చుతుంది; ధరలు అక్రమంగా, దారుణంగా పెరుగుతూనే ఉంటాయి. ప్రభుత్వ నిస్సహాయత ఎక్కువవుతూనేఉంటుంది.

ఇప్పటికైనా కేంద్రీ ప్రభుత్వం ధైర్యం తెచ్చుకుని మూల సమస్యకు చికిత్స చెయ్యాలి. అసలు మూల సమస్య అర్థంలేని ధరల పెరుగుదల. వాటిని నిర్దాక్షిణ్యంగా తగ్గించగలిగే నైతిక ధైర్యం ప్రభుత్వానికి రావాలి. ఉదాహరణకు — కొద్ది మాసాల క్రితం కిలో 360 పైసలుండే కొబ్బరినూనె ధర ఇప్పుడు 700 పైసలు ఎందుకయింది? ఎవరు పెంచారు?

జీవితావసర వస్తువుల ధరలను బట్టి జీవనవ్యయ సూచిక ఉంటుంది. పారిశ్రామిక ముడిపదార్థాలూ, ఉక్కూ, యినుమూ, సిమెంటూ — వాటి ధరలను కంట్రోలుచేస్తున్న ప్రభుత్వం, వంట నూనెలూ, పప్పుదినుసులూ, చింతపండూ మిరపకాయలూ, సబ్బులూ, టూత్‌పేస్టూ, — మొదలైన వినియోగ వస్తువుల ధరలను ఎందుకు కంట్రోలు చేయలేకపోతున్నది?

నిస్సహాయతవల్లనా? ఇష్టంలేకనా? నిస్సహాయత అనుకోవడానికి వీలులేదు; బియ్యం, గోధుమలు, చక్కెర, ధరలను కంట్రోలు చేస్తున్న ప్రభుత్వం తక్కిన వినియోగ వస్తువుల జోలికి ఎందుకు పోవడంలేదు? అందుకు కావలసిన అధికారం ప్రభుత్వానికి ఉంది. వర్తక వర్గాలను అరుపులో పెట్టడానికి మొహమాటపడుతున్నదా? సంకోచానికి కారణాలేమిటి?

వినియోగ వస్తువుల ఉత్పత్తిదారులు, టోకు వ్యాపారస్థులు — వారి మధ్య దేశవ్యాప్తంగా ప్రబలమైన సంఘీభావం ఉన్నదనడానికి ఎన్నో నిదర్శనాలున్నాయి. దేశంలో ఏ ప్రాంతానికి వెళ్లినా నెలనూనె ధరలు ఒకేరీతిలో ఉన్నాయి. ఒకే రకంగా పెరుగుతున్నాయి. వాటి ఉత్పత్తి తగ్గిందనడానికి వీలులేదు ఉత్పత్తి కేంద్రాలు, రవాణా చార్జీలు మొదలైనవాటితో నిమిత్తం లేకుండా మనరాష్ట్రంలో కొబ్బరికాయ ధర ఎక్కడికి వెళ్లినా ఒకే విధంగా ఉండంటే అర్థమేమిటి? తిరుచిరాపల్లిలోనూ, నందికొట్కూరులోనూ, ఢిల్లీలోనూ వంటనూనె ధరలో వ్యత్యాసం లేదంటే ఆశ్చర్యం కాదా?

వినియోగవస్తువులన్నింటి ధరలలోనూ పరిస్థితి అలాగే ఉంది. ఒక రకమైన గుత్త వ్యాపారం దేశవ్యాప్తంగా కొనసాగించి పద్ధతిప్రకారం ధరలను అక్రమంగా పెంచడానికి ఉత్పత్తిదారులూ, టోకు వ్యాపారస్తులూ, డిస్ట్రిబ్యూటర్లూ పథకం పేసుకున్నటు అర్థమవుతూనే వుంది.

ఈ పరిణామం తమకు తెలియదని ప్రభుత్వం అంటే హాస్యాస్పదంగా ఉంటుంది. ప్రభుత్వం స్వప్నలోకంలో విహరించడం లేదు. అన్నీ తెలిసినా ఉపేక్షిస్తున్నది. జనరల్ ఎన్నికలు దగ్గిరపడుతున్నాయి గనక వర్తక వాణిజ్య సంఘాల జోలికి పోవడం యిష్టంలేదని అనుకోవలసి వస్తున్నది. ఎన్నికల ఖర్చుల నిమిత్తం భూరి విరాళాలిచ్చేవి వర్తక వాణిజ్య వర్గాలేకదా! అంతకన్న విపులీకరణ అవసరం లేదు. వారికీ వీరికీ మధ్యనున్న అనుబంధం దేశానికి తెలియనిది కాదు.

ఐనా—పాలకవర్గం ఒకటి సకాలంలో గ్రహించాలి. అదుపు తప్పిన అధికధరలనేవి మొత్తం దేశ ఆర్థికవ్యవస్థనులోలోపలనుండి చెదలు దొలిచినట్లు దొలిచి వేస్తాయి. ఆ చిహ్నాలే నేడు కనిపిస్తున్నాయి. శిథిలస్థితిని యిప్పటికైనా, అరికట్టాలంటే. వినియోగ వస్తువుల ధరలను తగ్గించడానికి ఉత్పత్తిదారులపైనా, టోకు వ్యాపారులపైనా తీవ్ర చర్యలు తీసుకుని, కంట్రోలు చేయవలసి ఉంది. డిఫెన్స్ ఆఫ్ ఇండియా చట్టం ఉంది. ఆర్డినెన్సు అధికారాలున్నాయి, కావలసిందల్లా వాటిని వినియోగించే సంకల్పం మాత్రమే. హద్దు పద్దూలేని ధరల ఆర్థిక సంక్షోభానికి దారి తీస్తుంది. నేటి ఇండోనీషియా దుస్థితి నుండి మనం గుణపాఠం నేర్చుకోగల్గాలి.

కోమింటాంగ్ చైనాతో దౌత్యసంబంధాలు

చర్చలకై త్వరలో తైవాన్ ప్రతినిధివర్గం రాక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3 (యు.పి.ఐ.) భారతదేశంతో దౌత్యసంబంధాల్ని నెలకొల్పుకోటానికి కొమింటాంగ్ చైనా ప్రతినిధివర్గం త్వరలోనే న్యూఢిల్లీ రానున్నారని తైవాన్‌నుంచి విశ్వసనీయంగా తెలుస్తున్నది. భారతదేశానికి జాతీయ చైనా ఇవ్వదలచిన ఆర్థిక సాంకేతిక సహకారాన్ని గూర్చిన పలువ్యవహారాలు ఈప్రతినిధివర్గం వారు భారతప్రధానితో చర్చించుతారు.

జాతీయచైనాకు, భారతదేశానికి మధ్య దౌత్యసంబంధాలు నెలకొల్పటానికి సన్నాహాలు జరుగుతున్నాయని గ్రహించిన కమ్యూనిస్టుచైనా, రెండు దేశాలనే సిద్ధాంతం భారతదేశ మతం కాదనిభారత దేశం తనవిధానాన్నే అతిక్రమించటం అన్యాయమని పెకింగ్‌లోని చైనా విదేశాంగ కార్యాలయం ఒకనివేదాన్ని ప్రారంభించింది. అంతేకాదు వివిధ దేశాల్లోని తన దౌత్యకార్యాలయాలకు ఆనినాదాన్ని కొనసాగించమని ఆదేశించిందిగూడా.

విద్యుచ్ఛక్తితో నడిచే నాగలి

చండీగఢ్, ఫిబ్రవరి 3 రాష్ట్రంలో ప్రవేశపెట్టబడిన యాంత్రికవ్యవసాయరంగంలో, ఇటీవల జపానునుండి దిగుమతి చేసుకోబడిన యాన్‌మార్ విద్యుత్ నాగలి ఓ కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తుందని చెప్పాలి. చిన్న తరహా రైతులకై ప్రత్యేకంగా తయారుచేయబడిన ఈ విద్యుత్ నాగలి, దున్నటం, కలపటం, నీళ్లు తోడటం, క్రిమిసంహారణా పొడుల్ని వెదజల్లటం వంటిపనులు గూడా చేస్తుంది.

దీనిని రైతులకు సరసరాచేయటానికి గాను పంజాబ్ రాష్ట్ర కోడర్ టిల్ సప్లై అండ్ మార్కెటింగ్ ఫెడరేషన్ వారు ప్రత్యేకమైన శ్రద్ధ వహించారు.

రాజకీయ పర్యావలోకనం

భారత విదేశాంగ విధానం-పరిశీలన

(నిన్నటి తరువాయి)

భారత విదేశాంగ విధానం ఏమిటి? అనే ప్రశ్నకు సమాధానం చెప్పాలంటే సందర్భాన్నిబట్టి, ప్రయోజనాన్నిబట్టి ఆలోచించాలి. అలాటి విధానాన్ని రూపొందించే వ్యక్తుల అస్తిత్వ, ప్రవర్తనకూడా దృష్టిలో పెట్టుకోవాలి. స్వయం సంపూర్ణతను అర్థంచేసుకొని, అంతర్జాతీయ సమస్యల్ని ఆకళింపుచేసుకొని, మాటలగారడీకి బలికాకుండా విలువలను దృష్టిలో పెట్టుకొనివిదేశాంగ విధానం రూపొందించాలి. ఏ విధానమైనా ఎంత విపులతతో రూపొందిందామనుకున్నా ఆదర్శం ఒకటి. నీప్పాటికత ఏయే పాళ్ళలో పుచుకోవాలో అధికార స్థానంలో వున్నవారికి అర్థం కావాలి అయితే నెహ్రూ వారసులు పెద్ద సంఘటనల్నికూడా చిత్తస్థైర్యంతో ఎదుర్కోగలరని యిటీవలి సంఘటనలు ఋజువుపరచినయ్. 1962 తో పోల్చితే నేడు ఉన్నత్తిన్నా బాగా తగ్గినట్లే. ఇదా విచిత్రమేమంటే ఇటీవల పాకిస్తాన్‌తో జరిగిన పోరాటం వలనయీ రెండు దేశాల మధ్య స్నేహ సంబంధాలు పెరిగాయే అవకాశాలు జాస్తి అయినయ్. కారణం తలిసినదే. సహకారానికి ముందు పరస్పర గౌరవం అవసరం. ఇండియా సైన్యం పాకిస్తాన్ భూభాగంలోకి ప్రవేశించేవరకు మనపట్ల వారికి గౌరవం కొరవడింది. అంతవరకు చైనా-పాకిస్తాన్ దేశాలు భారతదేశ శక్తిని శంకిస్తూ వచ్చాయి. (రాణ్ ఆఫ్ కచ్ ఒడంబడికవలన బహుశః శాస్త్రి ప్రభుత్వం కూడా నెహ్రూ పంథానే అనుసరిస్తుందని పాకిస్తాన్ పొరపాటుగా భావించివుండొచ్చు.)

కొమింటాంగ్ మార్గంలోబడి పోతున్నదన్నట్టుగా భారత ప్రజాస్వామ్యాన్ని చూస్తూవచ్చింది పాశ్చాత్యలోకం. చైనా అభివృద్ధిలెక్కల్ని చూపి జాతీయాభివృద్ధి అంచనాలు గమనించిన కొందరు అభిమానులు, మరికొందరు మేధావులు, అభివృద్ధికర పత్రికా రచయితలమనుకునేవారు కొందరూ భారతదేశ విధానాలకి అతంతవచ్చినట్లుభావించారు. (ఇండియా క్లిష్టపరిస్థితి అనే పుస్తకంలో రోనాల్డ్ సెగల్ వ్రాతలు చదవండి.) ఇలాంటి వారు అప్పుడప్పుడూ ఇండియాకు రావటం, ఒకటి రెండు నెలలు వుండటం చూసిన పెద్ద పట్టణాలే మళ్లీ చూడటం యింతకుపూర్వం కలసిన ప్రొఫెసర్లు, ఉపాధ్యాయులు సంపాదకులు, ఉద్యోగస్థులను కలియడం. దానితో కొన్ని నిర్ణయాలకు రావటం—ఇదీ వరస. ఇలాంటివారికి భారతీయ కాపలలో ఏ ఒక్కటీ రాదు సరికదా పల్లెప్రాంతాలలో ఏమి జరుగుతుందో లోతైగా తెలియదు. కమ్యూనిస్టు చైనాతో వ్యాపారాన్ని పెంపొందించుకోవాలను కునే కమ్యూనిస్టేతర పాశ్చాత్యులు కూడా యీ దోరణే వ్యక్తంచేస్తున్నారు దీనితో భారతదేశంలోనిమేధావుల స్థాయి దెబ్బతినుచున్నది ఏమదేశ పరిస్థితులగురించి పాశ్చాత్యులు చెప్పే వివరాలపై ఆధారపడటం మన మేధావులకు పరిపాటి అయింది. అటుపాశ్చాత్యులలోనూ యిటు భారతదేశంలోనూ యిలాంటి నిరాశావాదుల మనస్తత్వం వలన, వారనుకునే ప్రమాదం యింకా త్వరగా వచ్చే అవకాశం వుంది. భారత ప్రజాస్వామ్యానికి చిహ్నాలుగా, ప్రజాస్వామ్యమనుగడకు తీవ్రగా భావించబడిన నెహ్రూ అంతటివాడు పోతలనంతరం ఏమి మిగులుతుందనే భయపడ్డారు. ఇలాంటివారెవరంటే 1980 ప్రాంతంలో వామపక్షాల ప్రవాహానికి కొట్టుకుపోయినవారు కొందరు. లేదా యుద్ధానంతరం 'అభివృద్ధికాముల మ'నే పేరుతో పలుకుబడి సంపాదించుకోటానికి తహతహలాడిన ఆడంబరవాదులు మాత్రమే.

నెహ్రూ అనంతరం దేశం పదోరకమైన నియంతృత్వానికి గురిఅవుతుందని గాని లేదా దేశం విచ్ఛిన్నమై, ఆర్థిక ప్రతిష్టంభన ఏర్పడి, రాజకీయ విచ్ఛిత్తి ఆవరించి, పిల్లలను అదుపులో పెట్టలేని భారీకుటుంబం తిరుగా అయిపోతుందని వీరి ఉద్దేశం.

ఇలాంటివారిప్రమాణగ్రంథంలో నేటి భారతదేశ సుస్థిర ప్రజాస్వామిక వ్యవస్థ గాని లేక పాకిస్తాన్ దురాక్రమణను, చైనా అణుబిమేటాన్ని ఎదుర్కొనేశక్తి గాని వ్రాయబడలేదు. బహుశా ఆ జాపత్రాలా నేడు కొంత గుణపాఠాన్ని నేర్చుకున్నారనీ, ఈ విధ్యాయం ఆశ్చర్యపడరనీ భావిద్దాం.

విదేశాంగ విధానం ఎలా వుండాలి?

దేశీయ విధానాలవలె విదేశాంగ విధానాన్ని నిర్ణయించేటప్పుడు కూడా దేశావసరాలను దృష్టిలో పెట్టుకొని నియాలి. మన దేశావసరాలలో ప్రజాస్వామ్యం సెక్యులరిజం ఆర్థికాభివృద్ధి సాంఘికన్యాయం ప్రధానమైనవి. కనుక భారత విదేశాంగ విధానం ప్రపంచంలో ప్రజాస్వామ్యాన్ని బలపరిచేదిగావుండాలి అంతమాత్రాన ప్రజాస్వామ్యపు లోటుపాట్లను అర్థరహితం చేయమని అర్థంకాదు. అలాగే ప్రతిపారి నియంతృత్వానికి వ్యతిరేకంగా ముందుకు దూకమనికాదు. ప్రజా స్వామ్యానికి నియంతృత్వానికి స్థానికంగానూ, విశ్వవ్యాప్తంగానూ పోరాటం సంభవించినప్పుడు తప్పనిసరిగా ప్రజాస్వామ్యంపట్లే మన సానుభూతి వుండాలి. ప్రపంచంలో ప్రజాస్వామ్యం సుస్థిరంగా వుండటం నియంతృత్వం తగ్గిపోవటం మన జాతీయావసరాలలో ఒకటి నియత్నాం లాంటి స్థానిక పోరాటం

(మిగతా చివరి పేజీలో)

మూలం: ఏ. బి. షా

అనువాదం: ఎన్. ఇన్నయ్య

వార్తా లేఖ

శ్రీశైలం విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు సమస్యలు

జనవరి 31 న శ్రీశైలం విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు నిర్మాణ కార్యక్రమంలో ప్రధానస్థానం కల్గిన కాఫర్ డాముకు వుపాది పూర్తి అవడంతో ఆ ప్రాజెక్టు కట్టడంలో ముఖ్య ఘట్టం ఒకటి పూర్తి అయింది! శ్రీశైలం ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌లో నిర్మాణమవుతూన్న వివిధ భారీ ప్రాజెక్టులలో ప్రముఖస్థానం వహిస్తోంది. 46 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించుటకు 1963 జూలై నెలలో స్వర్గీయ శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ శంఖుస్థాపన జరిపిన యీ ప్రాజెక్టు పూర్తి అయినప్పుడు 400 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని తయారు చేయుటకు వీలుంటుంది. ఒక్కొక్కటి 110 మెగావాట్ల విద్యుచ్ఛక్తి తయారు చేయగల వాలుగు జనరేటర్లు మొదట ఏర్పాటుచేయబడతాయి. పిమ్మట మరొక 300 మెగావాట్ల విద్యుచ్ఛక్తి తయారుచేయగల మూడు జనరేటర్లు స్థాపించబడతాయి.

ఇప్పటివరకు పదికోట్ల రూపాయల ఖర్చుతోకొన్ని ప్రధానావసరమైనవనులు పూర్తియినవి. ఈ సంవత్సరం (1965-66లో) 588 లక్షల రూపాయల విలువ గలపని జరిగింది. ఇతర దేశాన్ని ఎదుర్కొన్న అత్యవసర పరిస్థితి దృష్ట్యా (1966-67లో) ప్రాజెక్టు కార్యక్రమానికు 450 లక్షల రూపాయలు మాత్రం కేటాయించబడింది. ఈ తక్కువ కేటాయింపువల్ల అత్యవసర కట్టడి కార్యక్రమ నిర్వహణలో ఇబ్బంది కలుగకపోయినా ఎక్కువ తొందరగా పనిసాగించుటకు కొంత ఆటంకాయం రావచ్చు. ప్రాజెక్టు కార్యక్రమాలకు అవసరమయిన యంత్రసామగ్రిని విదేశాలనుండి దిగుమతి చేసుకొనుటకు విదేశమారకం కేటాయించుట. అంతవరకు అత్యవసర యంత్రసామగ్రిని ఇతర ప్రాజెక్టులనుండి ఇక్కడకు తరలించుటకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన ఏర్పాట్లవల్ల కేటాయించినడబ్బును ఫలదాయకంగా ఖర్చు చేయుటకు అవకాశం ఏర్పడుతుంది. ప్రాజెక్టు అధికారులు యీ విషయంలో నిర్ణయించబడిన పరకాల నిర్వహణకు పూనుకొని ముందుకు సాగిపోవుటకు ప్రయత్నించవలసి ఉంది. వారీ విషయంలో శ్రద్ధ వహిస్తూఉండటం ముదావహం.

శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణంపూర్తయిన తరువాత ఆంధ్రప్రదేశ్, దానితోబాటు ఇరుగుపొరుగు రాష్ట్రాల విద్యుచ్ఛక్తి అవసరాలు కొలవరకు తీర్చబడతాయి దేశంమొత్తంమీద 1971వాటికి 220 లక్షల మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి పెట్టుకున్న లక్ష్యాన్ని అందుకొనుటకు కూడ ఇది తోడ్పడుతుంది. అంతేకాక యీ ప్రాజెక్టు నిర్మాణంవల్ల చేకూరే పేరొక ప్రధానమయిన లాభం విద్యుచ్ఛక్తిని చవుకగా తయారుచేసి సరఫరా చేయుటకు కల అవకాశం అయితే ఫలితాలువచ్చి వాటిద్వారా రాష్ట్రం, దేశం లాభం అనుభవించగలుగుటకు ఒక ముందు మరకు. దానిని పూర్తిగా ఉన్నప్పుడు పూర్తిగానవలసి ఉంది. మరొక క్లిష్ట సమస్య నదీ గర్భంలో నీటిని చేసవిశాలంలో పూర్తిగాతోడివేసి నదీగర్భంలో సిమెంటు పునాది నిర్మించవలసిఉంది. యీ కార్యక్రమం ప్రత్యేకాలంలో అతిత్వరితంగా పూర్తికాకపోయినా మరొక సంవత్సరంవరకు ఆ కార్యక్రమం వాయిదాపడవలసివస్తుంది ఇట్టి సమస్యలు ఎదురుకాకుండా అవసరమైన వస్తుసామగ్రి డెల్డిడ్లు. నీటినిండే ఇంజన్లు సమకూర్చుకొనుటకు పూనుకోవలసి ఉంది

ఈ ఏర్పాట్లు క్రమంగా జరిగి శ్రీశైలం ప్రాజెక్టునిర్మాణం విద్యుచ్ఛక్తి ఉత్పత్తి మొదలు పెట్టడం అంచనా ప్రకారం పూర్తికావచ్చు. లేక వాటిలో ఏ విధమయిన లోటు ఆటంకం జరిగినా నిర్మాణం ఆలస్యం అవవచ్చు. వీటిని ఎదుర్కొనుటలోనే కేంద్రప్రభుత్వ సహకారం, సహకారం రాష్ట్ర ప్రభుత్వానికి కావలసి ఉంది. యీ సహకారాన్ని పెంపొందించుటకు ఏర్పాటయిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులుకలసి సమన్వయ సంఘం ఈ విషయంలో ప్రత్యేకశ్రద్ధ వహించి ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించుటకు సలహాలను అందిచ్చినట్లయితే ఇంజనీర్లకు సాంకేతిక సిబ్బందికి ఉత్సాహకరంగా ఉంటుంది.

శ్రీశైలం ప్రాజెక్టు విషయంలో ఇతర ప్రాజెక్టులలో సాధారణంగా ఏర్పడిన కొన్ని ప్రత్యేక ఇంజనీరింగు సమస్యలు ఏర్పడుతున్నవి. వీటిలోకొన్ని పైన పేర్కొనబడినవి. కాఫర్ డాములు బలంగాఉండి వరదల పెద్ద వరదలభారాటికి తట్టుకోగలిగిన సగటని ఫలవంతంగా పూర్తిఅయినట్లే, నిపుణతతో సమర్థవంతంగా యీ కార్యక్రమం పూర్తిచేసిన ఇతర కట్టడ కార్యక్రమాలు సాఫీగా, త్వరగా పూర్తిఅవవచ్చు.

1971 నాటికి మొదటి విద్యుచ్ఛక్తి ఉత్పత్తి యంత్రం నెలకొల్పవచ్చని ఇంజనీర్లు, నిపుణులుచేసిన అంచనాపైన వివరించిన కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగడంపై ఆధారపడి ఉంటుంది.

ఈ విధంగా పట్టి ఆటంకంలేకుండ నిర్మాణం పూర్తయినప్పుడే అప్పటి నిర్మాణఖర్చు అంచనాలకు విలువ ఉంటుంది. ఏ సందర్భంలో నైనా ఏ విషయంలోనైనా ఆటంకాలు ఏర్పడినా ఉదాహరణకు ముఖ్యంగా యంత్రపరికరాల దిగుమతి విదేశ మారకం కేటాయింపు జరుగకపోయినను. ఆ అంచనాలు తలక్రిందులై ఖర్చు పెరుగుటకు అవకాశం ఉంటుంది. అట్టి పరిస్థితి ఏర్పడకుండా జాగ్రత్త వహించాలని భారత ప్రధానంగా ప్రాజెక్టు అధికారులకు సూచన అటు తరువాత రాష్ట్ర కేంద్రప్రభుత్వాలు పని ఉంటుంది. కేంద్ర ప్రభుత్వఅధికారులు ఈ విషయంలో సానుభూతితో సహకార దృష్టితో వ్యవహరిస్తూ వుండటం ముదావహం.

గత పద్దెనిమిది నెలలలోను అయిన నెట్టుబడికి సరిపోయిన ఫలితములు వచ్చినవనే అనుకోవచ్చు. కాని ఇప్పటి వరకు మొత్తం కార్యక్రమంలో నాలుగవవంతు వరకు మాత్రమే అయినదని ఇంకా మూడువంతుల కార్యక్రమం ఎక్కువ క్లిష్టమైన కార్యక్రమం మిగిలి ఉన్నదని ప్రాజెక్టు చూసినవారికి తెలుస్తుంది. ఈ కార్యక్రమం వచ్చే ఏడాదు ఏండ్లలో పూర్తి చేయబడుతుందా అనే ప్రశ్నతో అది తప్పక పూర్తిచేయబడుతుందనే ఆశ కూడా ఉంది. ఎప్పటికప్పుడు జరుగుతున్న పని పోకడను పరిశీలించడంతోబాటు డబ్బు ఖర్చుకు సంబంధించిన విషయాలుకూడ శ్రద్ధగా పరిశీలించి. ఖర్చుపెట్టబడుతున్న ప్రతి రూపాయికి తగిన ప్రతిఫలం వచ్చిందా లేదా అనే పరిశీలన కూడా అవసరం.

శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ శ్రీశైలం ప్రాజెక్టు శంఖుస్థాపనచేస్తూ దానిని ఆధునిక దేవాలయాలలో ఒకటని వర్ణించారు. ఈ దేవాలయ నిర్మాణంలో పనిచేసేవారు ఇతర దేవాలయాల నిర్మాణాలలో పనిచేసే శిల్పులవలె వ్యక్తిగత లాభం కొరకు కొన్ని ఒక గొప్ప ప్రజాహిత కార్యం నిర్వహిస్తున్నామనే ఉద్దేశంతో బాధ్యత గలిగి కష్టించి సమర్థతతో పనిచేసి ప్రాజెక్టును త్వరలో పూర్తిచేయుటలో తోడ్పడవలసి ఉంది. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి తన ప్రారంభోపన్యాసంలో ఇతర సిబ్బంది యొక్క శ్రద్ధను మెచ్చుకొని ప్రశంసించారు. ఆ ప్రశంసలో అందరూ పాలుపంచుకొని పూర్తిచేస్తారని ఆశిద్దాం.

(హిందూస్థాన్ టైమ్స్, ఇండియా న్యూస్ అండ్ ఫీచర్ ఎలియన్సు.)

జనవాణి

హౌసింగ్ బోర్డు గృహాల దుస్థితి

ఆర్యా!

స్వల్పాదాయవర్గాల కోసంహౌసింగ్ బోర్డు గృహాలు నిర్మిస్తున్నది. కార్మిక గృహావసతి దృష్ట్యా, జీవితభీమా సంస్థ వివిధ రాష్ట్రాలకు రుణాలను మంజూరు చేసింది. ఆంధ్రప్రదేశ్ వాటాక్రింద 124 లక్షల రూపాయల రుణాలు మంజూరైనవి. అయినా ఏమిలాభం? ఎన్ని లక్షలు, కోట్ల రూపాయల రుణాలు లభించినా స్వల్పాదాయవర్గాల పేరు చెప్పి అవినీతి పాల్పడే కొందరు తమ జేబులు నింపుకొంటున్నారని స్పష్టంగా తెలుస్తున్నది.

స్వల్పదాయవర్గాల వారి కోసమని హౌసింగ్ బోర్డు వారు నిర్మించిన గృహాలను వాయిదాలపద్ధతిలో విక్రయించటం జరుగుతున్నది. కార్మికులు వాయిదాల పద్ధతిమీద చెల్లించేసరికి వడ్డీ వ్యాపారుల చక్రవడ్డీలా ఇంతకు అంతై కార్మికుల వెన్నువిరిగిపోతున్నది ఈవాయిదా పద్ధతి విచిత్రంగా సృష్టించబడింది.

కొక్కులు ముక్కులు చేసుకుని సొంత ఇల్లు అనిపించుకుందామనే కార్మికుల ఆశ నిరాశ అవుతూఉన్నది. ఆ కాలనీలలో భవన నిర్మాణం పచ్చిమోసంతో కూడిఉంది. మట్టి అడుసుతో గోడలు నిర్మించి మసిపూసి మారేడుకాయలా పైనమాత్రం సున్నంతో సున్నగా చేశారు. హౌసింగ్ బోర్డు వారు గృహనిర్మాణానికి కాంట్రాక్టు పిలిచినప్పుడు మట్టి అడుసుతో భవనాలను నిర్మించాలని ప్రకటించారా? అలా కాని పక్షంలో అవినీతికి పాల్పడి శ్రామికులనెత్తురు పీల్చే కాంట్రాక్టర్లు మట్టిఅడుసుతో నిర్మించి ఇటు శ్రామికులను, అటు ప్రభుత్వాన్ని మోసంచేసి ఉండాలి. కాంట్రాక్టర్లు ఇలా ఉభయులను మోసంచేయాలంటే దీనికి సంబంధించిన ఇంజనీర్లను, తదితర అధికారులను కూడగట్టుకుని ఉండాలిగదా! లేకపోతే ఎలాసాధ్యం? కంట్రాక్టర్లు లంచాలు ఇచ్చి అధికారులను కిలుబొమ్మలుగా చేసుకుంటే ధనికాంతతో హౌసింగ్ బోర్డుకు, ఈ గృహనిర్మాణానికి సంబంధించిన ప్రభుత్వ ఇంజనీర్లు, అధికారులు పేదలను ఇలా దోచుకొంటున్నారా?

ఉదాహరణకు తీసుకోవాలంటే సీతాఫలమండిలో హౌసింగ్ బోర్డువారు నిర్మించిన కాలనీని చూడవచ్చు.

ఈ విధంగా మట్టి అడుసుతో నిర్మించిన భవనాలను పేదవర్గానికి అమికధరలకు విక్రయించి. (అంటే సిమెంటుతో నిర్మించిన ధరలకు) హౌసింగ్ బోర్డువారు ప్రజలను మోసంచేయడంలేదా? ప్రభుత్వ ఉన్నతాధికారులకు సంబంధించిన భవనాలుకూడా ఇలాగే నిర్మిస్తున్నారా?

సీతాఫలమండిలో సుమారు మూడేళ్ళక్రితం కొన్ని భవనములు నిర్మించారు. అంతా పూర్తయిపోయింది, కాని డ్రైనేజి విద్యుచ్ఛక్తి రెండూ సరఫరా చేసి అతిత్వరలో కార్మికులకు ఇవ్వాలి. ఇలాగే ఉండడం ఉభయులకు నష్టమే కదా!

మట్టిఅడుసుతో నిర్మించిన భవనాలకు కూడా సిమెంటులో నిర్మించిన భవనాలఖరీదే వసూలుచేస్తున్నారు. ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకొని కనీసం మట్టి అడుసుతో నిర్మించిన భవనాల ఖరీదును కొంత తగ్గించాలి. ఇక ముందు ఇలాంటి మోసంతో కూడిన భవననిర్మాణాలు మానుకుంటే అగుట్టాలి.

లంచాలకు పాల్పడి పనులను దోపిడీ చేసే అధికారులను నిర్దాక్షిణ్యంగా తొలగించి, వారిస్థానంలో నిర్మాణ నిపుణులైన అధికారులను నియమించి, ప్రభుత్వానికి విశ్వాసం కల్గించవలసి ఉంటుంది. ప్రజల సొమ్ము పోగొట్టి ప్రజలకు ఇ

భూమి శిస్తు వసూలు చెల్లనేరదని హైకోర్టులో రిట్

(ఆంధ్రభూమి విలేకరి)

హైదరాబాద్, ఫిబ్రవరి 3

పూర్వపు లక్కప్రకారం భూమిశిస్తు వసూలు చేస్తున్నందుకు అభ్యర్థన తెలుపుతూ ఈచర్య రాజ్యాంగంలోని 265వ అర్టికల్‌కు విరుద్ధంగా వున్నట్టు పేర్కొంటూ భూస్వాములనుండి వచ్చిన రిట్ పిటిషనను హైకోర్టువ్యాయమూర్తి శ్రీ గోపాలకృష్ణన్ నాయర్ కొట్టివేసుకొన్నారు కృష్ణాజిల్లాలోని పైకొ ప్పారీ ప్రాంతానికి చెందిన సుమారు మూడు వందలమంది భూస్వాముల తరఫున ఈ రిట్ పిటిషన్ దాఖలు అయినది. రాజ్యాంగం అమలులోకి రాకపూర్వమే ఆంధ్ర ప్రాంతంలోని భూములకు శిస్తు విధించడం జరిగిందని, అది అధికారులు పైకొన్న చర్యఅని రిట్ పిటిషన్‌లో వారు పేర్కొన్నారు. రాజ్యాంగం అమలులోనికి వచ్చిన తర్వాత శాసనసభ అనుమతి లేనిదే పన్ను విధించడానికివీలు లేదన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేసారు పూర్వం విధించిన పన్ను క్రింద శిస్తు వసూలు జరపడానికి శాసనసభ ఇంత వరకు శాసనం చేయలేదని ప్రస్తుతం జరిగే పన్నుల వసూళ్ళు రాజ్యాంగ విరుద్ధమైనవని పేర్కొన్నారు.

పిటిషనర్ తరఫున న్యాయవాది శ్రీ పి. ఎ. చౌదరి హాజరైనారు.

సూచాసింగ్‌ను రోహటక్‌కు కొనిరాక

రోహటక్, ఫిబ్రవరి 3 (పి.టి.ఐ) హైకోర్టు హత్య కేసులో ప్రధాన నిందితుడు సుచాసింగ్‌ను నిన్న రాత్రి ఢిల్లీనుండి ఇక్కడికి తీసుకు వచ్చారు. ఇతని కాపలాకై పోలీసులు పెద్ద ఎత్తున ఏర్పాట్లుచేశారు.

ఈ కేసులో మరో ముగ్గురు నిందితులు బలదేవ్ సింగ్, సుఖ్‌లాల్, నహర్ సింగ్ ఫౌజీలను ఇప్పుడు రోహటక్ జిల్లా జైలులో ఉంచారు. ఇదిన అనూహ్యితుడు దయాసింగ్ ఇంకా పట్టుబడలేదు.

సుచాసింగ్‌ను ప్రశ్నించడానికి హైకోర్టు హత్య కేసులో దర్యాప్తు చేస్తున్న పలువురు ఉన్నత పోలీసు అధికారులు ఇక్కడికి వచ్చారు.

పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్‌ను గత సంవత్సరం ఫిబ్రవరి 6వ తేదీన ఢిల్లీకి 18 మైళ్ళ దూరంలో గ్రాండ్ ట్రంక్ రోడ్డు మీద ఉన్న రహోయి గ్రామంవద్ద కాల్చి చంపారు.

ఇండియాకు డచ్ సహాయం హెచ్చింపు జరిగే సూచన

హేగ్, ఫిబ్రవరి 3 (రాయిటర్)

ఇండియాకు సహాయాన్ని హెచ్చించే విషయమై తమ ప్రభుత్వం యోచిస్తున్నట్టు డచ్ విదేశాంగ మంత్రి ప్రకటించారు. గత డిసెంబరు మాసంలో డచ్ ప్రభుత్వం ఇండియాలో కరువు నివారణకు 1,34,000 రూపాయల సహాయంచేసింది.

దేశంలో అమెరికా ప్రైవేట్ పెట్టుబడులు పెరిగే అవకాశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3 (పిటిఐ)

మన దేశంలో పెట్టుబడి పెట్టే అమెరికా వ్యాపారసంస్థలు నష్టాలకు గురికాకుండా అమెరికాప్రభుత్వం మరికొన్ని హామీలనివ్వడం దృష్ట్యా, ఇకముందు మన దేశానికి అమెరికాలోని ప్రైవేట్ పెట్టుబడులు మరింతగా లభించే అవకాశాలు ఏర్పడ్డాయి.

ఈ విధంగా మరికొన్ని హామీలిస్తానికి నిందించిన ఒప్పందంపై నిన్న ఇక్కడ భారత, అమెరికా ప్రభుత్వాల ప్రతినిధులు సంతకం చేశారు.

ఇప్పుడు భారతదేశంలో వ్యాపారం చేస్తున్న అమెరికా సంస్థలను జాతీయం చేయకుండా, ఇవి ఆర్జించిన లాభాల నుండి డాలర్ల రూపంలో భాగం తీసుకోకుండా అమెరికా ప్రభుత్వం కొంత కాలంనుండి హామీ మూలంగా రక్షిస్తున్నది.

ఇప్పుడు ఇచ్చిన కొత్త హామీలవల్ల ఈ అమెరికా వ్యాపారసంస్థలు యుద్ధ ప్రమాదం, ఇతర దౌర్జన్యచర్యలు, కొన్ని రకాలైన వ్యాపార సంబంధమైన నష్టాలవల్ల దెబ్బతిని పోకుండా అదనపు రక్షణలు లభించాయి.

ఇవి భారతదేశంలో వ్యాపారం చేసే అమెరికా సంస్థలకు అమెరికా ప్రభుత్వం ఇచ్చే హామీలు రక్షణలు భారతప్రభుత్వం ఆమోదించిన, పరిశ్రమలను స్థాపించిన సంస్థలకే ఈ రక్షణలు కల్పిస్తాయి.

ఫోరబ్బర్ ఫ్యాక్టరీ కార్మికసంఘం ఎన్నికలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్, ఫిబ్రవరి 3

హైదరాబాదు ఫోరబ్బర్ ఫ్యాక్టరీ కార్మికసంఘ సమావేశం శ్రీ ఎన్. విశ్వనాథం అధ్యక్షతన జరిగింది. సమావేశం రబ్బర్ ఫ్యాక్టరీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించింది.

సమావేశానికి సంఘానికి జరిగిన ఎన్నికలలో సంస్థ నూతన కార్యవర్గానికి ఈ దిగువనివారు ఎన్నికైనారు. అధ్యక్షుడు ఉపాధ్యక్షులు శ్రీయుతులు సత్యరావు, మాధవరావు. ఎన్. గణేశ్వరరావు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. విశ్వనాథం. సహాయ కార్యదర్శి శ్రీ అక్బర్ అలీ. ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ పి. లక్ష్మయ్య.



ఆర్థిక మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి గత సోమవారంనాడు హాయక్ నగర్‌లో కొబ్బరి మొక్క పరిశ్రమకు ప్రారంభోత్సవం చేసిన దృశ్యం

నంబూద్రిపాద్, మాధవన్ నాయర్ నిరశనదీక్ష

త్రివేంద్రం, ఫిబ్రవరి 3 (పి.టి.ఐ)

ఇ. ఎం, ఎస్. నంబూద్రిపాద్ ఇంకా 12మంది అతివాద కమ్యూనిస్టు డిటెన్యూలు నేడు మధ్యాహ్నం నుండి ఇక్కడి సెంట్రల్ జైలులో నిరవధిక నిరాహారదీక్ష ప్రారంభించారని అధికార వర్గాలద్వారా తెలియవచ్చింది.

డిటెన్యూలు ఉదయం పూట మామూలుగా భోజనంచేసినట్లు అధికారులు తెలిపారు.

అహోరాత్రమానికి సానుభూతిగా జనవరి 28నుండి శ్రీ ఎ. కె. గోపాలన్ ప్రారంభించిన నిరాహారదీక్షకు సానుభూతిగా ఇ.ఎం.ఎస్. ప్రభృతులు నిరాహారదీక్ష ప్రారంభించినట్లు తెలిసింది.

కాలికట్, ఫిబ్రవరి 3 (పి.టి.ఐ)

ఇక్కడ ప్రభుత్వ పాలిటెక్నిక్ ముందరగుమిగూడినవిద్యార్థిబృందాన్ని చెదరగొట్టడానికి నేడు పోలీసులు లాఠీ అనుసరించారు.

ట్రివేంద్రం; నేడు మధ్యాహ్నంవరకు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో ఎట్టి సంఘటనలు జరిగినట్టుగాని వార్తలులేవు. బస్సులు రైళ్లు సక్రమంగా నడుస్తున్నాయి ట్రివేంద్రంలోను, పరిసర ప్రాంతాలలోనుసంచార పోలీసుదళాలు గస్తీ తిరుగుతున్నాయి. ఈ వారంరోజుల ఇక్కడ నాలుగు కాలేజీలు మూసివేసారు. స్కూళ్లు మాత్రం చాలావరకు సక్రమంగా విద్యాబోధనలు సాగిస్తూనే ఉన్నాయి.

ఊరేగింపులు, ప్రదర్శనలపైగల నిషేధాజ్ఞలనుల్లంఘిస్తూసెక్రటేరియట్ ముందర ప్రదర్శనలు జరిపిన 30 మంది తిరుగుబాటు కేరళ కాంగ్రెస్ వలంటీర్లను పోలీసులు గేటుముందు నుండి తొలగించివేసారు. పికెటింగు సాగిస్తున్న 16 మంది అతివాద కమ్యూనిస్టులనుకూడా పోలీసులు గేటుముందు నుండి తొలగించి వేసారు. ఎ.కె.జి- గోపాలన్- ప్రాణంతో వెలగాటం తగదు. ఇ.ఎం.ఎస్. జిందాబాద్ అని వీరు నినాదాలు చేసారు.

క్విలన్:- పార్లమెంటులో మితవాద కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ గోవిందన్ నాయర్ నేటి నుండి నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించారు. ప్రాయోపవేశ ప్రారంభించడానికి ముందు ఆయనను ఒక ఊరేగింపులో కలెక్టరు కార్యాలయం ముందుకు తీసుకు వచ్చారు.

ప్రాచీన చరిత్రను స్ఫోరకంచేసే బొమ్మల ప్రదర్శనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3 (పి. టి. ఐ)

భారతదేశపు ప్రాచీన చరిత్రను వివరించేసే బొమ్మల ప్రదర్శనానికి విద్యామంత్రి శ్రీ ఎ. సి. జాగ్లా నేడు ఇక్కడ ప్రారంభోత్సవం జరుపుతూ, క్రమబద్ధంగా ఏర్పాటుచేసిన ఈ ప్రదర్శనాన్ని అందరూ సజలు ప్రత్యేకంగా చూడాలని పెంటనే తమతమస్థలాలలో తమ జీవనవిధానాన్నిగురించి కొన్ని అభిప్రాయాలు ఏర్పరచుకోవాలని బాలబాలికలు చూస్తారని చెప్పారు.

భారతదేశంలోని వివిధప్రాంతాలలో ఈ ప్రదర్శనం ఏర్పాటు చేయడానికి విద్యామంత్రిత్వశాఖ నిర్ణయించుచుందని విద్యామంత్రి తెలిపారు. అతి ప్రాచీన కాలంనుండి భారతదేశ ప్రజలకు, ఇతర దేశాల ప్రజలకు మధ్య ప్రత్యేకమైన సాంస్కృతిక సంబంధాలు జరుగుతూ ప్రదర్శనాలలో ఏర్పాటుచేసిన భారతీయ అందరు తమదేశ చరిత్రను తెలుసుకోవడానికి అవకాశం కలిగించే ప్రదర్శనాలలో ఒక మాతర ధృక్పథాన్ని ఇవ్వగలవని శ్రీ జాగ్లా చెప్పారు. రామాయణం మహాభారతాలనుండి ప్రారంభించి బౌద్ధులు, జైనులు, సంగీతం, నృత్యం, కళలు, వాస్తుశిల్పం, ఆధునిక భారత సంస్కృతి కార్యక్రమము ఉదయం 10 గంటలకు 11-00 ఆంగ్లములో వార్తలు వాతావరణ సూచన. అనగణమన ప్రసార సమాప్తి.

ఆకాశవాణి శనివారం 5-2-1966

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోహెర్ట్జ్)

ఉ 6-30 వందేమాతరం. కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని (విజయవాడనుండి రిలే) 6-55 మాస్టర్ ముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ (విజయవాడనుండి రిలే) 7-30 వి. అంకయ్య 7-45 సుగమసంగీత్ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 సంగీతరవళి 8-30 విజయవాడ వరకు 9-00 వాతావరణమూచన ప్రసార సమాప్తి.

11-45 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 12-05 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 తరువాత భారతి 1-30 ఆంగ్లంలో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 హైదరాబాద్ బి.వరకు 2-01 సుగమ సంగీత్: 2-10 ఉర్దూలో వార్తలు 2-20 చహాల్ పహల్ ఉర్దూలో కార్యక్రమము 3-00 వన్నెదర్శాలకు 3-20 బాలానందం 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-30 సాంకేతిక ప్రకటనలు 6-35 విజయవాడ వరకు 6-00 ఆంగ్లంలో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) (హైదరాబాద్ కడపలు మాత్రమే) 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 వస్తుశాస్త్రం 6-30 వ్యావసాయిక విషయాలు తరలు 7-00 తెలుగులో వార్తలు 7-15 దేశ 7-25 ముఖ్య ప్రకటనలు విరామ సంగీతం 7-30 చిత్రసీమ 7-45 మరచిపోయాను పాటికి 8-00 హిందీ పద్యకవి: తులసీదాసు ప్రబంధ (హిందీ) 8-10 సుగమ సంగీత్: (ఉర్దూ) 8-20 ప్రసంగం 8-40 సంగీత బోనీ. మ్యూజిక్ ఒటూజ్ 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణ మూచన. కేటి భావన. అనగణమన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

కడప

361.5 మీ (830 కిలోహెర్ట్జ్)

విశాఖపట్నం

332.6 మీ (930 కిలోహెర్ట్జ్)

మా॥ 6-30 నుండి రా॥ 9-30 వరకు

39.42 మీ 9385 కిలోహెర్ట్జ్

హైదరాబాద్ మాత్రమే

ఉ 8-30 హైదరాబాద్ ఎ వరకు 7.45 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోహెర్ట్జ్)

8-00 హైదరాబాద్ ఎ వరకు 9-00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోహెర్ట్జ్)

(హైదరాబాద్ మాత్రమే)

మ॥ 11-45 దీక్షితర్ కృతులు: నిలయవిద్వాంసులు 12-05 ప్రసార సమాప్తి.

12-30 హైదరాబాద్ ఎ వరకు 2-00 వాతావరణసూచన 2-01 వీణ పువు: నిలయవిద్వాంసులు 2-10 సంగీత రూపకములనుండి పాటలు 2-30 ఎస్. పద్మనాభ్, రాజకుమార 3-30 హైదరాబాద్ ఎ వరకు 4-00 ప్రసారసమాప్తి.

(4990 కిలోహెర్ట్జ్)

సా॥ 6-30 హైదరాబాద్ ఎ వరకు 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ ఎ వరకు 8-00 పి. కుప్పుస్వామి వయొలిన్ 8-55 హైదరాబాద్ ఎ వరకు 9-30 హైదరాబాద్ ఎ వరకు 11-05 వాతావరణ సూచన. కేటిభావన, అనగణమన, ప్రసార సమాప్తి.

విజయవాడ

367.1 మీ (840 కిలోహెర్ట్జ్)

ఉ 8-30 వందేమాతరం, సుప్రభాతం ప్రసార విశేషాలు 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని 6-55 మాస్టర్ ముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ 7-30 పాలపిట్ట: పిల్లల కార్యక్రమము 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 టి శ్రీరామమూర్తి వయొలిన్ 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే) 1-00 భోజనకాలం (హైదరాబాద్ నుండి) 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన. ప్రసారసమాప్తి.

సా॥ 6-30 సాంకేతిక ప్రకటనలు 6-35 లలిత సంగీతం 6-40 పద్యపఠనం 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 వాద్య బృందం 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 వస్తుశాస్త్రం (హైదరాబాద్ నుండి రిలే) 6-30 వ్యవసాయ విషయాలు (హైదరాబాద్ నుండి రిలే) 7-00 తెలుగులో వార్తలు 7-15 దేశ హైదరాబాద్ నుండి రిలే 7-25 ముఖ్య ప్రకటనలు 7-30 భారతమిథునం పద్యమిథునం 7-40 పద్యపఠనం 7-45 వాణిజ్య (హైదరాబాద్ నుండి రిలే) 8-00 కల్పవల్లి కోకిల కొడిగ పాటలు 8-40 లలిత సంగీతం 9-25 విరామ సంగీతం 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము 10-30 ఆంగ్లములో వార్తలు 11-00 వాతావరణ సూచన. అనగణమన ప్రసార సమాప్తి.

మౌంట్‌బ్లాంక్ వద్ద మృతుల స్మృతికి పుష్పగుచ్ఛం

చామొనిక్స్ (ఫ్రెంచ్ ఆల్ప్స్) ఫిబ్రవరి 3 (రాయిటర్)

జనవరి 24వ తేదీన 117 మంది ప్రయాణికులతో భారత బోయింగ్ విమానం మౌంట్ బ్లాంక్‌లో కూలిపోయిన చోట ఫ్రెంచి పర్వత పోలీసు దళం ఒక పుష్పగుచ్ఛాన్ని ఉంచింది.

ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలు, భారత ప్రభుత్వం, భారత విమానయాన సంస్థ పక్షాన జోహార్లు అర్పించడానికి ఈ పుష్పగుచ్ఛ ఉంచారు

మృతదేహాలను గాలించడాన్నీ, ప్రమాదానికి కారణాలను దర్యాప్తు చేయడాన్ని దట్టమైన మబ్బులు, విపరీతమైన గాడ్పుల వల్ల జనవరి 25వ తేదీన విరమించుకోవడం జరిగిన తరువాత నేడు మొట్టమొదటి సారిగా వాతావరణం ప్రశాంతం కాగానే యూరప్‌లో కల్లా ఎత్తైన 4,8607 మీటర్ల ఈ శిఖరం వరకు ఈ పోలీసు దళాలను తీసుకొని అనేక పోలీసు హెలికాప్టర్లు వచ్చాయి.

ప్రమాదవివారణలో సహాయకారిగా ఉపయోగపడగల ఈ లోయింగ్ ప్రయాణానికి సంబంధించిన రికార్డులను తెలియజేసే "బ్లాక్ బాక్స్" కోసం ఈ పోలీసులు ప్రయత్నించారు. కాని వారికృషి ఫలించ లేదు.

అయితే అక్కడ లభించిన కొన్ని వస్తువులను వారు చామొనిక్స్‌కు కొనితెచ్చారు. అందులో ఒక డిస్టో మాటిక్ సంచి. వందలాది ఉత్తరాలు. దాదాపు పదీ చెడిపోని ఒక కెమెరా. ఎన్నో పత్రాలు ఉన్నాయి.

వాతావరణం అనుకూలంగా ఉన్నప్పుడల్లా ప్రమాద స్థలాన్ని అన్వేషించడం జరుగుతుందని కాని సమగ్రమైన అన్వేషణ జరగడానికి మూడు, నాలుగు మాసాల వరకు వేచి ఉండవలసి రావచ్చునని ఒక అధికారి చెప్పారు.

పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్తు స్థాయీ సంఘ సమావేశం

ఏలూరు, ఫిబ్రవరి 3

ఇటీవల జరిగిన పశ్చిమగోదావరి జిల్లా పరిషత్తు వార్షిక స్థాయీ సంఘ సమావేశం మహిళా సంక్షేమ శాఖకు సంబంధించిన ప్రణాళిక పథకాలు ప్రణాళికలో చేర్చనిపథకాల అమలుద్వారా సాధించిన ప్రగతిని సమీక్షించింది. గ్రామస్థుల కోరికకు కీడలు కార్యక్రమం నిర్వహించడానికి జిల్లాలోని కీమడోలు సరఫరా నిమిత్తం పరిషత్తు స్థాయీ సంఘ సమావేశానికి జిల్లా కలెక్టర్ శ్రీ కె. సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు.

సాంఘిక సంక్షేమ శాఖామంత్రి పర్యటన

సాంఘిక సంక్షేమ శాఖామంత్రి శ్రీమతి టి. యస్. సదాలక్ష్మి ఫిబ్రవరి 5వ తేదీన హైదరాబాద్ నుండి నల్లగొండకు బయలుదేరి అక్కడి జిల్లా అధికారులను ఆహ్వానిస్తారు. శాసనసభ శాసనమండలి సభ్యులను, పార్టీ మోటు సభ్యులను కలుసుకుంటారు. తరువాత శ్రీమతి సదాలక్ష్మి మధ్యాహ్నం అధికారులతోను శాసనసభ్యులతోను మండల పార్టీ మోటు సభ్యులను కలుసుకొని అదేరోజు రాత్రి ఆమె రాజధాని తిరుగుతారు.

దేశంలో అమెరికా ప్రైవేట్ పెట్టుబడులు పెరిగే అవకాశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3 (పిటిఐ)

మన దేశంలో పెట్టుబడి పెట్టే అమెరికా వ్యాపారసంస్థలు నష్టాలకు గురికాకుండా అమెరికాప్రభుత్వం మరికొన్ని హామీలనివ్వడం దృష్ట్యా, ఇకముందు మన దేశానికి అమెరికాలోని ప్రైవేట్ పెట్టుబడులు మరింతగా లభించే అవకాశాలు ఏర్పడ్డాయి.

ఈ విధంగా మరికొన్ని హామీలిస్తానికి నిందించిన ఒప్పందంపై నిన్న ఇక్కడ భారత, అమెరికా ప్రభుత్వాల ప్రతినిధులు సంతకం చేశారు.

ఇప్పుడు భారతదేశంలో వ్యాపారం చేస్తున్న అమెరికా సంస్థలను జాతీయం చేయకుండా, ఇవి ఆర్జించిన లాభాల నుండి డాలర్ల రూపంలో భాగం తీసుకోకుండా అమెరికా ప్రభుత్వం కొంత కాలంనుండి హామీ మూలంగా రక్షిస్తున్నది.

ఇప్పుడు ఇచ్చిన కొత్త హామీలవల్ల ఈ అమెరికా వ్యాపారసంస్థలు యుద్ధ ప్రమాదం, ఇతర దౌర్జన్యచర్యలు, కొన్ని రకాలైన వ్యాపార సంబంధమైన నష్టాలవల్ల దెబ్బతిని పోకుండా అదనపు రక్షణలు లభించాయి.

ఇవి భారతదేశంలో వ్యాపారం చేసే అమెరికా సంస్థలకు అమెరికా ప్రభుత్వం ఇచ్చే హామీలు రక్షణలు భారతప్రభుత్వం ఆమోదించిన, పరిశ్రమలను స్థాపించిన సంస్థలకే ఈ రక్షణలు కల్పిస్తాయి.

కూర్గు రోడ్డుపై బస్సులు ఢీకొని 23 మందికి గాయాలు

తలిచ్చేరి, ఫిబ్రవరి 3 (పి. టి. ఐ)

ఇక్కడికి 22 మైళ్ళ దూరానవున్న తెలిచ్చేరివద్ద (కూర్గు రోడ్డుపై) నిన్న ఉదయం రెండు ప్యాసింజరు బస్సులు ఢీకొన్న ఫలితంగా గాయపడ్డ 23మందిని చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేర్చారు. గాయపడినవారిలో రెండు బస్సుల డ్రైవర్లు వున్నారు. వారిలో 15 మందిని చికిత్సచేసి పంపారు. మరి కొద్దిమంది ప్రైవేటు ఆస్పత్రులలో చికిత్స పొందుతున్నారు.

చిడుమూరులో ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాల

(ఆంధ్రభూమి విలేకరి)

భద్రాచలం, ఫిబ్రవరి 2

శ్రీ జలగం కొండలరావు ఖమ్మం జిల్లాపరిషత్తు అధ్యక్షుడు, యిచ్చటకు 60 మైళ్ళ దూరంలోయున్న చిడుమూరు అనే గ్రామంలో ఎయిడెడు ప్రాథమిక పాఠశాల భవనానికి ప్రారంభోత్సవం చేసారు.

యీ సందర్భంలో జరిగిన సమావేశానికి శ్రీ కాసెయ్య (కొత్తగూడెం పంచాయితీ సమితి అధ్యక్షుడు) అధ్యక్షత వహించారు. జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ లక్కినేని నరసయ్య హాజరయ్యారు.

కూనవరం సమితి అధ్యక్షుడు శ్రీ పొడియం దొర వందన సమర్పణ చేసారు.

భారత్ సేవక్ సమాజ్ వార్షిక సమావేశం

మీరట్, ఫిబ్రవరి 1

ఉత్తర్ ప్రదేశ్ భారత్ సేవక్ సమాజ్ వారి వార్షిక సమావేశం ఫిబ్రవరి 26, 27 తేదీల్లో బులంద్ షెహర్‌లో జరుగుతుంది.

ఈ సమావేశానికి ఉత్తర ప్రదేశ్ గవర్నరు శ్రీ విశ్వనాథ్ దాస్ ప్రారంభోత్సవం చేస్తారు. ఉత్తర్ ప్రదేశ్ మాజీ స్పీకర్, రాష్ట్ర భారత్ సేవక్ సమాజ్ ముఖ్యనాయకుడు అయిన శ్రీ ఎ. జి. ఖేర్ అధ్యక్షత వహిస్తారు. కేంద్ర హోంమంత్రి శ్రీ నందా, ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రిణి శ్రీమతి సుచేత కృపాలని, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ సి.బి. గుప్తా రాష్ట్ర కార్మికశాఖా మంత్రి శ్రీ ఎ. పి. జైన్ రాష్ట్రం మొత్తంనుంచి సుమారు 600 ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొనవచ్చని తెలుస్తున్నది.

గొర్రెపాటి వెంకట సుబ్బయ్య షష్టిపూర్తి ఉత్సవం

విజయవాడలో మార్చి నెలలో జరపడానికి సన్నాహాలు

విజయవాడ, ఫిబ్రవరి 3

ఆంధ్రప్రదేశ్‌లో రైతుజనావళికి శ్రీ గొర్రెపాటి వెంకట సుబ్బయ్య చేసిన గణనీయమైన సేవకు కృతజ్ఞతా సూచకంగా, ఆయన షష్టిపూర్తి ఉత్సవం విజయవాడలో మార్చి నెలలో జరపడానికి నిర్ణయించినట్లు సన్మాన సంఘాధ్యక్షుడు శ్రీ సుంకర సత్యనారాయణ ప్రకటిస్తున్నారు. శ్రీ టి. విశ్వనాథం ఆహ్వాన సంఘ సమితి కార్యదర్శిగా నియుక్తులైనారు. శ్రీ గొర్రెపాటి వెంకట సుబ్బయ్య షష్టిపూర్తి ఉత్సవ సందర్భంలో ఒక ప్రత్యేక సంచికను ప్రకటించాలని నిర్ణయించారు. ఆంధ్ర దేశంలోని రచయితలు రైతు సమస్యలకు సంబంధించిన ప్రత్యేక వ్యాసాలు, ఉద్బోధకరమైన గేయాలు, ఫిబ్రవరి 20వ తేదీలోపల ఆహ్వాన సంఘానికి పంపాలని శ్రీ సుంకర సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు.

అణ్వాయుధాల వ్యాప్తి నిరోధానికి సోవియట్ ప్రతిపాదనలు

మాస్కో, ఫిబ్రవరి 3 (ఎ.ఎఫ్.పి)

అణ్వాయుధాలు కలిగియున్న ఇతర దేశాలుకూడా మాలాగే చేయడానికి అంగీకరిస్తే మొట్టమొదటమేము అణ్వాయుధాలను ప్రయోగించమని ప్రమాణం చేయడానికి మాదేశం సిద్ధంగాఉందని సోవియెట్ ప్రధానమంత్రి అలెక్సీ కోసిగిన్ నిన్న ఇక్కడ ప్రకటించాడని టాస్ వార్తాసంస్థ తెలియజేసింది.

ప్రస్తుతం జెనీవాలో జరుగుతున్న నిరాయుధీకరణ మహాసభ ప్రతినిధులకు పంపిన సందేశంలో కోసిగిన్ ఈవిషయం తెలియజేశారు.

అణ్వాయుధాల విస్తరణను అరికట్టడానికి ఒప్పందం కుదరడం చాలాఅవసరమని ఈ సందేశంలో ఆయన నొక్కి చెప్పారు.

ఇటువంటి ఒప్పందం కుదరడానికి దోహదం చేసేందుకై, దీనిపై సంతకాలు చేసే అణ్వాయుధాలు లేనిదేశాలపై ఈ ఈ ఆయుధాలను ప్రయోగించడాన్ని నిషేధించే నిబంధనను చేర్చడానికి సోవియెట్ ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని కూడా కోసిగిన్ తెలియజేశారు.

బెల్లంపల్లిలో ఉపాధ్యాయుల కోరికల దినం

బెల్లంపల్లి, ఫిబ్రవరి 3

స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల భవనంలో శ్రీరామకృష్ణ శర్మ అధ్యక్షతన. ఇటీవల అసిఫాబాద్ సమితికి చెందిన రాష్ట్ర) ఉపాధ్యాయ సంఘం శాఖ సర్వసభ్య సమావేశం జరిగింది.

"నేడు ఉపాధ్యాయులుయెదుర్కొంటున్న సమస్యలనుగురించి కోరికలదినం జరుపవలసిన అగత్యాన్నిగురించి" సమితి శాఖ ఉపాధ్యక్షుడు శ్రీ ఎన్. మదనయ్య. మరికొందరు ఉపాధ్యాయులు ప్రసంగించారు.

కరువుభత్యంలో, రెండవ హెచ్చింపును వెంటనే అమలుజరపడానికి సత్వర చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ తీర్మానించారు.

ప్రాంతీయ సంఘం సమావేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 3

ఫిబ్రవరి 7వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు అసెంబ్లీ భవనాలలోని అసెంబ్లీ హాలులో ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘం సమావేశం జరుగుతుంది.

మద్రాసు, హైదరాబాద్ మధ్య ఏప్రిల్ నుండి ఎక్స్‌ప్రెస్ ట్రెయిన్

జబల్పూరు ఫిబ్రవరి 3 పి.టి.ఐ

హైదరాబాద్, మద్రాసు నగరాల మధ్య సరికొత్త ఎక్స్‌ప్రెస్ రైలు ఏప్రిల్ నుండి నడుపబడుతున్నది. వచ్చే ఏప్రిల్ నుండి ఈ ట్రెయిన్ రాకపోకలు ప్రారంభమవుతాయి.

సెంట్రల్ రైల్వేజనరల్ మేనేజర్ శ్రీ రతన్‌లాల్ వేడివిషయాన్ని రైల్వే వినియోగదారుల సలహా సంఘ సమావేశంలో వివరించారు.

న్యూఢిల్లీ, మద్రాసు మధ్య నడిచే 21 డౌన్, 22 అప్ ఎయిర్ కండిషన్ పద్మ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు ఏప్రిల్ 1 నుండి డీజిల్ లోకోల ఇంజన్లతోనడిపించుతారు.

ఇంజాపెట్టు అభివృద్ధి కార్యక్రమాలను అమలు జరుపుతున్నట్టు గూడా శ్రీ రతన్‌లాల్ తెలియజేసారు.

సిద్దిపేట చేనేత సహకార సంఘ మహాసభ

సిద్దిపేట, ఫిబ్రవరి 1

సిద్దిపేట చేనేత సహకారసంఘ 14వ వార్షిక మహాసభ గత నెల 19న తేదీన స్థానిక విక్టోరియాటాకీసులో శ్రీ బోడ రామచంద్రం అధ్యక్షతను జరిగింది.

మహాసభ ప్రారంభించుటకు ముందు శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నిర్యాణము పట్ల సంతాపతీర్మానము చేయబడినది.

శ్రీ పి. వి. రాజేశ్వరరావు సభను ప్రారంభించారు.

ఈ మహాసభకు సుమారు 600 మంది సభ్యులు హాజరైనారు. ఈ దిగువవారిని నూతన కార్యనిర్వాహకవర్గ సభ్యులుగా ఏకగ్రీవముగా ఎన్నుకోవడమైనది. శ్రీ బోడ రామచంద్రం అధ్యక్షుడు. శ్రీ గూడూరి కూచయ్య ఉపాధ్యక్షుడు. శ్రీ గుండు గౌరయ్య కార్యదర్శి. శ్రీ వీరబత్తిని రాజయ్య కోశాధికారి. కార్యవర్గసభ్యులు శ్రీయుతులు ఎనుగు పట్ల కాలయ్య. కడవెర్గు దర్శయ్య, కడవెర్గు రాజయ్య, అంశం నారాయణ, బిట్ల లక్ష్మీనర్సయ్య, గడ్డం సత్యయ్య మామిడ్యాల రాజయ్య.

ఇండియా-చైనా వివాద పరిష్కారానికి మూడవ పార్టీ మధ్యవర్తిత్వం

జయప్రకాశ్ నారాయణ్ సూచన

కటక్, ఫిబ్రవరి 3 (పి.టి.ఐ)

ఇండియా-చైనావివాదాన్ని పరిష్కరించుకోవడానికి కృషి చేయాలని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నిన్నటి రోజున మాచించారు.

నేటి పరిస్థితిలోవచ్చిన గొప్ప మార్పు దృష్ట్యా, కొలంబో రాజ్యాలుచేసిన సిఫార్సులను ఇప్పుడు వల్లెవేయడంవల్ల ఎట్టి ప్రయోజనం కలుగదని ఆయన చెప్పారు. కాబట్టి ఈ సందర్భంలో ఇండియా-చైనా దేశాల నాయకులు ఒకచోటచేరి, తమ విభేదాలను సుహృద్భావ పూరితమైన వాతావరణంలో చర్చించుకోవడానికి అవకాశం కల్పించే నిమిత్తం మూతన ప్రయత్నాలు చేయాలని ఆయన పేర్కొంటూ, ఇటువంటి కృషిని మూడవ

నిజామాబాద్ జిల్లాలో 48 స్కూళ్లకు కొత్త భవనాల నిర్మాణం

(ఆంధ్రభూమి విలేఖరి)
నిజామాబాద్, ఫిబ్రవరి 3

నిజామాబాదు కలెక్టర్ శ్రీ యం. ఎస్. వీర రాఘవన్ అధ్యక్షతన జిల్లా పరిషత్తు 2 3 4 5 6 స్థాయి సంఘాల సమావేశాలు ఇటీవల ఇక్కడ జరిగాయి.

నిజామాబాదు జిల్లా పరిషత్తు రెండవ స్థాయి సంఘ సమావేశం ఉపాధ్యాయులైన స్వర్ణకారుల పునరావాస పథకం క్రింద 56700 రూపాయల మొత్తాన్ని మంజూరులేసింది.

పరిశ్రమలు ప్రారంభించడానికి ఉపాధ్యాయులైన స్వర్ణకారులకు మాత్రమే రుణాలు మంజూరుచేయాలని జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ కె. ఆర్. రెడ్డి అన్నారు. లఘు పరిశ్రమలకు ముడిసరుకులు కేటాయించడానికి జిల్లా స్థాయిలో ఏర్పాటైన కమిటీకి సమావేశం శ్రీ కె. ఆర్. రాజారెడ్డి యం. రాజేశ్వరరావులను సభ్యులుగా నియమించింది. పరిశ్రమలశాఖ సాధించిన ప్రగతిని సమావేశం సమీక్షించింది.

21 హై స్కూళ్లు, 27 మిడిల్ స్కూళ్ళకు సుమారు 15 91 276 రూపాయల ఖర్చుతో భవనాలు నిర్మిస్తున్నట్లుజిల్లాపరిషత్తు కార్యదర్శి పరిషత్తు 3వస్థాయిసంఘ సమావేశంలో చెప్పడం జరిగింది. ఈ భవనాలకొరకు తెలంగాణా ప్రాంతీయసంఘ నిధులనుండి మంజూరు అయిన మొత్తంలో 3.52000 రూపాయలను వినియోగించినట్లు ఆయన తెలిపారు.

స్త్రీలకొరకు ఎడ్పల్లిలో వి.ఎల్.టి క్యాంపు ఏర్పాటుచేయడానికి జిల్లా స్థాయిసంఘం నిశ్చయించింది. మహిళలకు గ్రామీణ వాలంటీర్ల దళంలో శిక్షణనిచ్చి పోషకాహారం కల్పించడానికి జిల్లా స్థాయిసంఘ సమావేశం నిర్ణయం గైకొన్నది. ప్రభుత్వ హాస్టళ్ళలోని షెడ్యూల్డ్ కులాలు వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులకొరకు జిల్లాపరిషత్తు 5వ స్థాయిసంఘం 11 300 రూపాయల మొత్తాన్ని మంజూరుచేసింది. నిజామాబాదులోని వెనుకపడిన తరగతులవారిహాస్టల్ లోని బోర్డింగ్ సభ్యుల సంఖ్య 70 కాలాలన్న ప్రతిపాదనను సమావేశం ఆమోదించింది. జాబుర హాస్టల్ లోని బోర్డర్ల సంఖ్య 50 నుండి [illegible] హాస్టల్ లోని బోర్డర్ల సంఖ్యను 30 నుండి 50 కి పెంచడానికి సమావేశం నిశ్చయించింది.

ఆరవస్థాయి సంఘసమావేశం తెలంగాణా ప్రాంతీయ సంఘం క్రిందనున్న మైసూరు ఆరిగేషన్ పథకాల అమలు ద్వారానూ సాధించిన ప్రగతిని సమీక్షించింది. షక్కెర్ నగర్ లోని లజాసుగర్ ఫ్యాక్టరీ నుండి 25 మైళ్ళ మేర ప్రాంతాన్ని చెరుకు సెన్సుర్డ్ పథకాలలో చేర్చవలసిందని సమావేశ సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు. జానకం పేట సహకార చక్కెరమిల్లు, సరిసర ప్రాంతాలలో చెరుకు సెన్సుర్డ్ రోడ్లునిర్మించే పథకాలను చేపట్టవలసిందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

అటవీ సంపదను అగ్ని ప్రమాదంనుండి కాపాడే విధానం

కర్నూలు, ఫిబ్రవరి 3

ఇక్కడికి సుమారు 22 మైళ్ళ దూరంలోగల ఉమ్మరాజుపల్లివద్ద ఈ జిల్లాలో మొదటిసారిగా అటవీ సంపదను అగ్ని ప్రమాదం నుండి రక్షించే విధానం మొన్న 23వ తేదీన అటవీ శాఖాధికారులు ప్రదర్శించారు. శ్రీ ఏ. వెంగళరెడ్డి యం. యల్. సి ఈ ప్రదర్శనాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంలో ఏర్పాటైన సమావేశానికి కర్నూలు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ యస్. రఘురామిరెడ్డి అధ్యక్షత వహించారు.

ప్రారంభంలో జిల్లా ఫారెస్టు ఆఫీసర్ శ్రీ యస్. సూర్యనారాయణ స్వాగతం చెప్పారు.

జిల్లా పాలనలో [illegible] అటవీ సంపదను [illegible] అవసరాన్ని గురించి వివరించారు.

భువనగిరిలో గ్రంథాలయానికి ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి విలేఖరి)
భువనగిరి, ఫిబ్రవరి 3

శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి గ్రంథాలయానికి, భువనగిరి వర్తక సంఘం అధ్యక్షుడు శ్రీ రామ్‌దయాళ్ నేటు మొన్నటిరోజున ఇక్కడ ప్రారంభోత్సవం జరిపారు. ఈ సమావేశానికి శ్రీ మంచాల మల్లేశం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంలో గ్రంథాలయ ఆవశ్యకతను వివరిస్తూ శ్రీయుతులు ఎ. పి. ఎస్. అయ్యర్, ఎం. ప్రభాకరరావు గుండవరపు సత్యనారాయణ పిచ్చిరెడ్డి, కివన్ దాసీ ప్రభృతులు ప్రసంగించారు ఈ గ్రంథాలయ నిర్మాణానికి 25 వేల రూపాయలు స్థానిక వర్తకసంఘం 7 వేల రూపాయలు ఎ. సి. ఎస్. డబ్ల్యు వారు విరాళాలుగా ఇచ్చారు. ప్రస్తుతం ఈ గ్రంథాలయంలో రెండు వేల రూపాయలు ఖరీదుచేసే గ్రంథాలు ఉన్నాయి ఈ గ్రంథాలయానికి శ్రీ ఎ పి ఎస్ అయ్యర్ కన్వీనర్ గాను, మరి ముగ్గురు కార్యవర్గ సభ్యులుగాను ఎన్నికైనారు.

నిజామాబాద్ కలెక్టర్‌కు జర్నలిస్టుల విజ్ఞప్తి

(ఆంధ్రభూమి విలేఖరి)
నిజామాబాద్, ఫిబ్రవరి 3

నిజామాబాద్ జిల్లా జర్నలిస్టులసంఘం అత్యవసర సమావేశం వెనుక ఇక్కడ జరిగింది. శ్రీ బి. గంగారెడ్డి అధ్యక్షత వహించారు. రెండునిమిషాలు మౌనం పాటించి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, డాక్టర్ భాభాలకు శ్రద్ధాంజలి ఘటించారు.

జర్నలిస్టుల ఇబ్బందులను కోరికలను జిల్లా కలెక్టర్ కు నివేదించడానికి శ్రీయుతులు బి. గంగారెడ్డి, ఎం. వి. రవీంద్, గుండాచారి అబిద్ అన్వారీలతో ఒక ప్రతినిధి వర్గాన్ని నియమించారు. ముఖ్యమంత్రి నిజామాబాద్ వచ్చినప్పుడు ఆయనను కలుసుకొని ఒక మెమొరాండం సమర్పించాలనికూడా ఈసమావేశం నిర్ణయించింది.

శాస్త్రి మృతికి నగర గ్రంథాలయ సంఘ సంతాపం

హైదరాబాద్, ఫిబ్రవరి 3

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ లైబ్రరీల అసోసియేషన్ ఆధ్వర్యాన గత నెల 27 న సుల్తాన్ బజార్ లోని వై. యం. ఐ. ఎస్. హాల్ లో జరిగిన ఇంట నగరాల ఎయిడెడ్ లైబ్రరీల సంఘ ప్రతినిధుల సమావేశం స్వర్గీయ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి ఆకస్మిక మృతిపట్ల గాఢ సంతాపం ప్రకటిస్తూ సానుభూతి తీర్మానం చేసింది. సమావేశ సభ్యులు రెండు నిమిషాలపాటు మౌనాన్ని పాటించారు. సమావేశానికి శ్రీ కె. వెంకటచలం అధ్యక్షత వహించారు.

జనసంఘ్ కార్యవర్గ సమావేశం

వరంగల్, ఫిబ్రవరి 3

భారతీయ జనసంఘ్ వరంగల్ శాఖా కార్యవర్గ సమావేశం ఈ నెలలో ఇక్కడ జరుగుతుంది. తాష్కెంట్ ఒప్పందం అనంతర పరిస్థితి ముఖ్యమైన అంశాలను సమావేశం పరిశీలిస్తుంది. కాన్పూర్ లో జరిగిన జనసంఘ్ కేంద్రకార్యవర్గ సమావేశం గైకొన్న నిర్ణయాలు తదితర సంస్థాగత విషయాలపై కార్యవర్గ సమావేశ సభ్యులు చర్చ జరుపుతారు. వచ్చేసంవత్సరంలో జరుగనున్న జనరల్ ఎన్నికల కొరకు ఒక ముఖ్యమైన కార్యక్రమాన్ని ఈ సమావేశం రూపొందిస్తుందని తెలుస్తున్నది.

కర్నూలులో శ్రీనివాస నాటక కళా పరిషత్తు ఎన్నికలు

(ఆంధ్రభూమి విలేఖరి)
కర్నూలు, ఫిబ్రవరి 2

స్థానిక శ్రీ శ్రీనివాస నాటక కళా పరిషత్తుకు 1966 వ సంవత్సరానికి దిగువ పేర్కొనిన వారు కార్యవర్గ సభ్యులుగ ఎన్నికైనారు.

అధ్యక్షులు శ్రీ ఎ. వేణు గోపాలరావు, ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. డి. వైరామమూర్తి, కార్యదర్శి శ్రీ టి. కె. ఎస్. మణి.

దర్శకుడుగా శ్రీ పి. జి. సత్యనారాయణ, సంగీత దర్శకుడుగా శ్రీ ఎం. రమణ, నృత్యదర్శకుడుగా శ్రీ బి. ఉమాకాంతం ఎన్నికైనారు.

గత బుధవారంనాడు నగరానికి వచ్చిన మైసూరు రాష్ట్ర సాంస్కృతిక బృందం

పెకింగ్ లో పంచన్ లామా నిర్బంధం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3 (యు. పి. ఎస్)

పంచన్ లామా తన నలుగురుసహచరులతో పెకింగ్ లో చైనాబలగాలు ఉన్నట్టు భూట్టాన్ నుండి వచ్చిన వార్త తెలుపుతున్నది. టిబెట్టులోపంచన్ లామా జాడ తెలియడంలేదని, గత జులై మాసంగా ఆయనేమైందీ అర్థంగావటంలేదని ఇటీవల "లా"ను సందర్శించి తిరిగి వచ్చిన నేపాల్ వాణిజ్య ప్రతినిధి వర్గంవారు తెలుపుతున్నారు. లాసాలోని చైనా సైనికాధికారులు టిబెట్టువాసులనుంచి సభ్యాన్ని మరుగు పరచటానికి యత్నిస్తున్నారని, పంచన్ లామా నివాసం మీద, కొన్ని బౌద్ధ విద్యాలయాలపైన ఆ మధ్య మిలిటరీ అధికారులు దాడులు జరిపారని ఆ ప్రతినిధివర్గం వెల్లడి చేశారు.

టిబెట్టుపై చైనా అధికారాన్ని గుర్తిస్తూ చైనా సైనిక చర్యల్ని సమర్థిస్తూ టిబెట్టు ప్రజలనుద్దేశించి ప్రకటించవలసిందిగా చైనా తెచ్చిన ఒత్తిడికి పంచన్ లామా తలవొగ్గలేదన్న కారణంగా ఆయన్ను ఆయన సహచరులను బందీలుగా పెకింగ్‌కు రహస్యమార్గాన తరలించడం జరిగిందని భావించబడుతున్నది.

ఎన్. జి. వో లకు నాయకుల సలహా

మచిలీపట్నం, ఫిబ్రవరి 3 పిటిఐ

రాష్ట్ర ఎన్.జి.వోల సంఘ సహాధ్యక్షుడు శ్రీ కె. బి. రాజారావు తూర్పు కృష్ణాజిల్లా ఎన్ జి వోల సంఘ కార్యదర్శి శ్రీ వి.వి ఎస్. సోమయాజులు గత నెల 24వ తేదీ నుండి 28వ తేదీవరకు గుంటూరు జిల్లాలోని వివిధ తాలూకాలలో పర్యటించి ఫిబ్రవరి 9న నిరసనదినం కార్యక్రమం జయప్రదంగా అమలుజరుపవలసిందని ప్రభుత్వోద్యోగులకు ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేసారు. ఎన్ జి వోల కోర్కెలు సాధ్యమైనంతవరకు త్వరలో మార్చి మొదటివారంలో పనికి హాజరుకాకుండా వుండడానికి సంసిద్ధం కావలసిందని వారు కోరారు. గుంటూరు, తెనాలి, ఒంగోలు వినుకొండ నర్సారావుపేట, సత్తెనపల్లి, గురజాల మాచర్ల ప్రాంతాలలో జరిగిన ఎన్.జి వోల సభలలో శ్రీ రాజారావు ప్రభృతులు ప్రసంగించారు.

పౌర విమానయాన శాఖోద్యోగుల ప్రదర్శనలు

మద్రాసు, ఫిబ్రవరి 3 (యు. పి. యస్)

మీనంబాకం విమానాశ్రయానికి 7 మైళ్ళ దూరంలోవున్న పొరూర్ వైర్లెస్ స్టేషన్ లోనూ, అడయార్ కు 7 మైళ్ళ దూరంలో ఉన్న వెల్లిచెల్లి డివిఓ స్టేషన్ లోగల గత కొద్ది సంవత్సరాలుగా ఉద్యోగులకు త్రాగు నీటి సౌకర్యాలు తదితర సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్నారని తెలుస్తున్నది.

కంట్రోలర్ ఆఫ్ కమ్యూనికేషన్స్‌కు ఎన్నిసార్లు విన్నవించినా ప్రయోజనంలేక పోయిందని, పై అధికారులు నిర్లక్ష్యం చేయటంవలన అయా కేంద్రాల్లోని పౌర విమానయాన శాఖోద్యోగులు చాలా ఇబ్బందులు పడుతున్నారని. కారణంగా ఆ మధ్య జరిగిన సివిల్ యావియేషన్ శాఖ ఉద్యోగుల యూనియన్ జనరల్ బాడీ మీటింగ్‌లో కంట్రోలర్ ఆఫ్ కమ్యూనికేషన్స్ కార్యాలయం ముందు శాంతియుతమైన వ్యతిరేక ప్రదర్శనలు చేయటానికి నిర్ణయం జరిగిందని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

న్యూస్‌ప్రింట్ ఉత్పత్తిని పెంచడానికి ప్రభుత్వ పథకాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3 (యు.పి యస్)

న్యూస్‌ప్రింట్ ఉత్పత్తి కావలసిన "బాగాస్సే"ని విడిగా కొంత సరఫరా చేసే నియమంపై కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రివర్గం వారు పంచదార ఫ్యాక్టరీలను కొలకొల్పటానికి క్రొత్త లైసెన్సులు మంజూరుచేయ నిశ్చయించారు.

పంచదార ఉత్పత్తిలో వినియోగించబడే చెరుకు నుండి బాగాస్సే లభిస్తుంది కేవలం వంటచెరుకు గానేగాక. బాగాస్సే కాగితం తయారీకి ప్రధాన వస్తువైంది.

ఈ సంవత్సరం పంచదార మిల్లుల నుండి సుమారు 100 లక్షల టన్నుల బాగాస్సే లభిస్తుందని అంచనా వేయబడింది. ప్రస్తుతం 1.8 లక్షల న్యూస్ ప్రింట్ ను ఉత్పత్తిచేసే 6 కాగితం మిల్లులు మూడువేల టన్నుల బాగాస్సేని ఉపయోగిస్తున్నాయి. త్వరలో ఏడాదికి 2 50 లక్షల టన్నుల న్యూస్ ప్రింట్ ను ఉత్పత్తిచేయగల 11 కాగితం మిల్లులు నెలకొల్పబడుతాయి.

గోల్డ్ బాండ్ల ప్రచారానికి కార్టూన్ ఫిలిమ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3 పిటిఐ

గోల్డ్ బాండ్లలో మదుపు పెట్టవలసిన అవశ్యకతను తెలియజెప్పే ఒక రంగుల కార్టూన్ చలనచిత్రాన్ని దేశంలోని అన్ని ముఖ్యమైన సినిమాహాళులలోనూ ఫిబ్రవరి ఆరవతేదీన విడుదల చేస్తున్నారు. ఈచిత్రానికి 'స్వర్ణస్వర్ణ' అని నామకరణంచేశారు. ఈచిత్రాన్ని కేంద్ర ప్రభుత్వ ఫిలిమ్స్‌డివిజన్ విడుదల చేస్తున్నది.

ఈ చిత్రానికి ఆధారం సుప్రసిద్ధ మిడాస్ రాజుకథ. ఈయన పట్టిందల్లా బంగారం అయింది.

కొత్తగా విడుదలచేసిన భారతీయ వార్తాచిత్రాలలో ఢిల్లీలో నేత్రోత్సవంగా జరిగిన రిపబ్లిక్ దినోత్సవ విన్యాసాలు. ప్రధాని ఇందిరాగాంధీ రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా జాతికిచ్చిన సందేశం దృశ్యాలు ఉన్నాయి.

పవిత్ర సంగమస్థానం అలహాబాద్ లో స్వర్గీయ శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి చితాభస్మ నిమజ్జనోత్సవాన్ని చిత్రించిన ప్రత్యేక వార్తాచిత్రంకూడా విడుదల అయింది.

కొతులాపురంలో శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు

సికిందరాబాదు, ఫిబ్రవరి 3

బోయిన్‌పల్లి సమీపంలోని కొతులాపురంలో వేంచేసివున్న శ్రీ వేణుగోపాలస్వామివారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 4వ తేదీనుండి 8వ తేదీవరకు జరుగుతాయి 6వ తేదీ రాత్రి తిరుకళ్యాణోత్సవం జరుగుతాయి.

బస్తర్ లో ఆదివాసుల గుంపుపై పోలీసుల బాష్పవాయు ప్రయోగం

జగదల్ పూర్ (బస్తర్, మధ్యప్రదేశ్, ఫిబ్రవరి 3 పిటిఐ)

జగదల్ పూర్ పట్టణానికి 24 మైళ్ళ దూరంలో నున్న కేశరపాల్ గ్రామంలో సోమవారం సాయంకాలం ధాన్యం లెవి సేకరణను అటకాయించిన ఒక గుంపును చెదరగొట్టడానికి పోలీసులు లాఠీచార్జి చేశారు. తదుపరి బాష్పవాయువు ప్రయోగించారు. ఈ కొండజాతివారి గుంపులో అధిక భాగం స్త్రీలే ఉన్నారు.

ఈ సంఘటనలో కొద్దిమంది గాయపడ్డారు, 14 మందిని అరెస్టు చేశారు.

ఈ గ్రామంలో సోమవారంనాడు సుమారు ఐదువేల మంది జనం గుమికూడి ధాన్య సేకరణ కేంద్రానికి నిండా బస్తాలు వేసుకొని పోతున్న ఒక బండిని అటకాయించారు. వాళ్ళకు ఎంత నచ్చచెప్పినప్పటికీ ఫలితం కనుపించనందువల్ల పోలీసులు లాఠీచార్జు చేశారు. వారిని చెదరగొట్టడానికి తరువాత బాష్పవాయు ప్రయోగం కూడా చేయవలసి వచ్చిందని అధికారికంగా వచ్చిన వార్తలు తెలియజేశాయి.

కాశ్మీర్‌పై చర్చలకు రావాలని పాకిస్తాన్ ప్రతిపాదన

రావల్పిండి, ఫిబ్రవరి 3 (రాయిటర్)

శాంతి చర్చలు జరుపడానికి ఈ మాసాంతంలోగానీ, మార్చి ఆరంభంలోగానీ మంత్రివర్గ ప్రతినిధి వర్గాన్ని పంపాలని భారత ప్రభుత్వానికి పాకిస్తాన్ సూచించింది అభిజ్ఞవర్గాలద్వారా తెలియవచ్చింది.

ముఖ్యసమస్యయైన కాశ్మీర్ పై సంభాషణలు జరుపడానికి ఆరు అంశాలు గల ఒక ఎజెండాను పాకిస్తాన్ ప్రతిపాదించిందనికూడా వీరు చెప్పారు

ఉభయదేశాల మధ్య వ్యాపారం రాకపోకలు వార్తాప్రసారం, ఆర్థిక సంబంధాలగురించి మంత్రివర్గస్థాయిలో చర్చలు జరగాలన్న భారత ప్రభుత్వ కోరికకు జవాబుగా ఈ సూచనచేయడం జరిగింది

ఈ చర్చలు జరగడానికి ఫిబ్రవరి 28 మార్చి 8వ తేదీల మధ్యకాలం అనుకూలంగా ఉంటుందనికూడా పాకిస్తాన్ సూచించినట్లు తెలియవచ్చింది.

ఫిబ్రవరి 6న కేరళ నూతన గవర్నరు ప్రమాణస్వీకారం

ట్రివేండ్రం, ఫిబ్రవరి 3 (యు ఎన్ ఐ.)

కేరళ గవర్నరుగా నియమితులైన శ్రీ భగవాన్ సాహే ప్రస్తుతగవర్నరుగా శ్రీ ఎ. పి. జైన్ ఇక్కడఉండగానే ప్రమాణస్వీకారం చేయడం ద్వారా కేరళలో ఈపారి నూతనసంప్రదాయాన్ని సృష్టించబోతున్నారు.

శ్రీ జైన్ ఫిబ్రవరి 6న ఢిల్లీకి వెళ్ళారు. శ్రీ సాహే ఆరోజునే ప్రమాణస్వీకారం చేస్తారు

శ్రీ జైన్ జైపూర్ కాంగ్రెస్ మహాసభలో పాల్గొంటారు. ఫతేపూర్ లో ఆయన స్థానివాస మేర్పరచుకొనగలరని తెలుస్తున్నది. ఆయన ముందుకూడా రాజకీయాలలో పాల్గొనగలరని, వచ్చే ఎన్నికలలో పార్లమెంటుస్థానానికి పోటీ చేయగలరని తెలుస్తున్నది.

భారత-పాకిస్తాన్ మధ్య గగనతల సమస్యలపై సేనానుల సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3 (పి టి ఐ)

భారత-పాకిస్తాన్ దేశాల వైమానిక దళాధిపతులు సమావేశమైనప్పుడు ఒకరి భూ భాగంపై మరొకరి విమానం ఎగరడం గగన సీమల ఉల్లంఘించడంవంటి సమస్యలపై చర్చలు జరగవచ్చునని తెలియ వచ్చింది.

ఫిబ్రవరి 28వ వారంలో వైమానికుల 30వ సమావేశం జరిగే సమయంలోనే వీరి సమావేశం కూడా జరగవచ్చును.

గత సెప్టెంబర్ లో జరిగిన పోరాటం వల్ల నౌకాయానానికి సంబంధించిన సమస్యలేవీ ఉత్పన్నంకాలేదు. కనుక ఉభయదేశాల నౌకాదళాధిపతుల సమావేశం జరగక పోవచ్చు.

జమ్మూ సచివాలయం ముందు శరణార్థుల నిరశనదీక్ష

జమ్మూ, ఫిబ్రవరి 3 (పిటిఐ)

డిసెంబర్ 28వ తేదీన శరణార్థులపై పోలీసులు లాఠీచార్జి చేయడం, తత్ఫలితంగా అనేకులు గాయపడటంపై వ్యాయమూర్తులద్వారా విచారణ జరిపించాలన్న తమ కోరికను తీర్చడంలో రాష్ట్రప్రభుత్వం విఫలమైనందుకు నిరసనగా సుమారు వేయిమంది శరణార్థులు నిన్న ఉదయం రాష్ట్రప్రభుత్వ సచివాలయం ముందు నిరశనదీక్షను ఉద్యమించారు. ఈ శరణార్థులు భాఖ్ నుంచి వచ్చారు. ప్రస్తుతం ముల్లా శరణార్థుల శిబిరంలో ఉంటున్నారు.

అంతకుముందు ఈ శరణార్థులు తమ కోరికలను తీర్చక పోవడానికి నిరసనగా రాష్ట్ర పునరావాస మంత్రి, ప్రభుత్వంను నిందిస్తూనినాదాలు చేశారు.

కర్నూలుజిల్లా ద్రాక్ష తోటల పెంపకందార్ల సంఘం ఏర్పాటు

(ఆంధ్రభూమి విలేకరి)
కర్నూలు, ఫిబ్రవరి 2

కర్నూలు జిల్లాలో ద్రాక్షతోటల పెంపకందార్లకు అవసరమైన సౌకర్యాలు సమకూర్చే నిమిత్తం కౌన్సిల్ సభ్యుడు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ద్రాక్షతోటల పెంపకందార్ల సంఘం ఏర్పాటైంది. ఈ జిల్లాలో 500 ఎకరాలలో ద్రాక్షతోటలు పెంచుతున్నారు. ద్రాక్షపండ్లను నిల్వచేసేటందుకు తగు వసతులను కల్పించే విషయంలో కూడా ఈ సంఘం కృషిచేస్తుంది

దిగువ పేర్కొనినవారు కార్యవర్గ సభ్యులుగ ఎన్నికైనారు.

ఉపాధ్యక్షులు: శ్రీయుతులు ఆర్. తిప్పారెడ్డి ఇ. తిమ్మారెడ్డి కోళాది కారి శ్రీ టి. శివయ్య. కార్యదర్శి శ్రీ సి సుంకిరెడ్డి సంయుక్త కార్యదర్శి శ్రీ ఎం. బి వీరారెడ్డి.

విలేకరి అరెస్టుపట్ల కేరళ యూనియన్ కార్యదర్శి నిరసన

(ట్రివేండ్రమ్, ఫిబ్రవరి 3 పి టి ఐ)

మొన్న త్రిచూర్ లో విద్యార్థుల ప్రదర్శనలు జరిగినప్పుడు అక్కడ సమాచార సేకరిస్తున్న త్రివేండ్రం మళయాళ దినపత్రిక "కేరళ కౌముది" విలేకరి శ్రీ కే. జె వర్గీస్‌ను అరెస్టు చేయడాన్ని కేరళవర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. పి. మాధవన్ నాయర్ నిన్న ఒక పత్రికాప్రకటనలో నిరసించారు.

పత్రికా విలేకరులు తమ విధులను నిర్వహిస్తున్నప్పుడు వారి పట్ల వివక్షత శ్రీ మాధవన్ నాయర్ ప్రభుత్వాధికారులను కోరారు.

విదేశీ ద్రవ్యార్జనకు కాఫీతోటుల పెంపకం

విజయవాడసభలో తెన్నేటి సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
విజయవాడ, ఫిబ్రవరి 2

రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలలో ముఖ్యంగా చిత్తపల్లి, అరకులోయ రంపచోడవరం, పాడేరులలోని సుమారు 7600 ఎకరాలలో కాఫీతోటలు పెంచడానికి అవకాశమున్నట్టు కాఫీ బోర్డు మాజీ అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం ఇటీవల ఇక్కడ వెల్లడించారు.

ఇటీవల జరిగిన రాష్ట్ర కాఫీ వర్తకుల సంఘ వార్షికోత్సవానికి శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షత వహిస్తూ ఈ విషయాన్ని తెలియచేసారు. తాను కాఫీ బోర్డు అధ్యక్షుడుగా వ్యవహరించిన సమయంలో (మూడవ పంచవర్ష ప్రణాళిక అమలు కాలంలో) రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలలో కాఫీతోటలు పెంచడానికి అవసరమైన చర్యలు గైకొనవలసిందని కేంద్రప్రభుత్వానికి సూచించడం జరిగిందన్నారు. ఈ ప్రతిపాదనను అప్పటి కేంద్ర పౌరసరఫరాల మంత్రి స్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రి అంగీకరించారని అయితే పొరపాటున దీనిని కొండతెగల సంక్షేమ కార్యక్రమాలతో కలపడంవల్ల కాఫీతోటల పథకం ఆమలు నిలుపుదల అయినట్టుఅయిన పేర్కొన్నారు ఈపథకం అమలుకు 11 కోట్లరూపాయల మొత్తాన్ని మంజూరుచేస్తే కాఫీ తోటల ద్వారా ప్రతిసంవత్సరం 8 కోట్ల రూపాయల మేరకు విదేశీమారక ద్రవ్యాన్ని ఆర్జించడానికి వీలేర్పడగలదన్న అభిప్రాయాన్ని శ్రీ తెన్నేటి విశ్వనాథం వ్యక్తం చేసారు. ఈపథకం అమలుజరిపే బాధ్యతను తనకు అప్పగిస్తే దీనిద్వారా 8 కోట్ల రూపాయల మొత్తం మేరకు విదేశీద్రవ్యాన్ని సంపాదించ గలనని ఆయన అన్నారు. రుచికరమైన మంచి కాఫీ తయారుచేయడానికి కాఫీ లో చక్కెరకు కలపవలసిన అవసరం లేదన్నారు.

కాఫీ వర్తకుల సంఘ అధ్యక్షుడు శ్రీ పి. సుబ్రహ్మణ్యం ముఖ్యఅతిథులకు సభికులకు స్వాగతంచెప్పారు సంఘ కార్యదర్శి శ్రీ ఎస్. కృష్ణమూర్తి సంస్థవార్షిక నివేదికను చదివారు. సభలో కాసిన సభ్యుడు డాక్టర్ టి. వి. ఎస్ చలపతిరావు ప్రసంగించారు.

రాష్ట్రకాఫీ వర్తకులసంఘ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీయుతులు హెచ్. టి. వాసుదేవరావు, ఎస్.కృష్ణమూర్తి ఎన్నికైనారు.

కిష్టాపూర్‌లో జాతర

ఉట్నూరు, ఫిబ్రవరి 2

ఉట్నూరు తాలూకాకు చెందిన కిష్టాపూర్ గ్రామంలో క్రిందటివారం గిరిజనులజాతర జరిగింది. ఈ సందర్భంలో స్థానిక పంచాయితీసమితి ఏర్పాటుచేసిన ప్రదర్శనంలో, పశుసంగాభివృద్ధి, సాంఘికవిద్య, పరిశ్రమశాఖ తరఫున స్టాల్స్ ఏర్పాటు చేశారు.

ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన సభకు అదిలాబాద్ జిల్లా కలెక్టరు శ్రీ కె. రఘునాథరావు అధ్యక్షత వహించారు. ప్రజలు సమర్పించిన విజ్ఞాపన పత్రంలో మాచించిన అంశాలను క్రోడీకరించి సమావేశంలో చదివి వినిపించారు.

కుర్మగూడ బాలసంతు సంఘం ఎన్నికలు

సికిందరాబాద్, ఫిబ్రవరి 2

సికిందరాబాదులోని కుర్మగూడలో బాలసంతు సంఘం వార్షిక సర్వసభ్య సమావేశం శ్రీ టి. శివయ్య అధ్యక్షతన జనవరి 30వ తేదీనాడు ఇక్కడ జరిగింది

దిగువ పేర్కొనినవారు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

అధ్యక్షుడు శ్రీ కె. యాదగిరి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్ బాలయ్య సంయుక్త కార్యదర్శి శ్రీ వి సోమయ్య కోశాధికారి శ్రీ కె. శంకరయ్య.

ఇతర సభ్యులు. శ్రీయుతులు కె. మాదరి. కె. ఎల్లయ్య ఎస్. యాదగిరి కె. వెంకటదాస్ ఎం. నారాయణ. టి గండయ్య కె. మైసయ్య. ఎం ఓబన్న. టి. స్వామి. శ్రీ వి సత్తయ్య.

కిష్టాపూర్‌లో జాతర

ఉట్నూరు, ఫిబ్రవరి 2

ఉట్నూరు తాలూకాకు చెందిన కిష్టాపూర్ గ్రామంలో క్రిందటివారం గిరిజనులజాతర జరిగింది. ఈ సందర్భంలో స్థానిక పంచాయితీసమితి ఏర్పాటుచేసిన ప్రదర్శనంలో, పశుసంగాభివృద్ధి, సాంఘికవిద్య, పరిశ్రమశాఖ తరఫున స్టాల్స్ ఏర్పాటు చేశారు.

ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన సభకు అదిలాబాద్ జిల్లా కలెక్టరు శ్రీ కె. రఘునాథరావు అధ్యక్షత వహించారు. ప్రజలు సమర్పించిన విజ్ఞాపన పత్రంలో మాచించిన అంశాలను క్రోడీకరించి సమావేశంలో చదివి వినిపించారు.

వాణిజ్యభూమి

మద్రాసుస్టాక్ మార్కెట్‌లో కాఫీ, పెనీల వాటాలలో చురుకుగా వ్యాపారం

మద్రాసు ఫిబ్రవరి 8

నేడు మద్రాసు స్టాక్ ఎక్స్ఛేంజిలో ప్లాంటింగ్స్‌లో వ్యాపారం చురుకుగా జరిగింది.

ప్లాంటింగ్స్‌లో బ్లూమౌంటెన్స్‌వాటాలలో క్రిందటి ముగింపుధర స్థాయిలోనే బేరాలు జరగగా కొచ్చిన్ మలబార్స్ 25 పైసలు. కన్నాలిడేటెడ్ కాఫీ వాటాల ధర ఒక రూపాయి పెరిగాయి.

చెక్ స్టయిల్స్‌లో ఒక్క పాత్ ఇండియా విస్కోజ్ వాటాలలో క్రిందటి ముగింపు ధరల స్థాయిలోనే బేరాలు జరిగాయి.

మిశ్రమజాబితాలో ఇండియా సిమెంట్స్ వాటాల ధర 2 పైసలు మాత్రం పెరిగింది.

ముగింపు ధరలు (ఫిబ్రవరి 8)

హాయిదా జాబితా:-

దక్కన్ సుగర్స్ 8-70, బ్లూమౌంటెన్ 2-00, కొచ్చిన్ మలబార్స్ 6-75 కన్నాలిడేటెడ్ కాఫీ 3-07 పెరియకరమలై 3-65 లక్ష్మి 114-50, మదురా 82-25, పాత్ ఇండియా విస్కోజ్ 104-00, తిరువాన్కూరు రేయాన్స్ 14-90 అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ 18-80 అశోక్ లీల్యాండ్స్ 6-00, దాల్మియా సిమెంట్ 12-20, ఇండియా సిమెంట్స్ 4-82 మెట్టూర్ కెమికల్స్ 11-10.

నగదుజాబితా -

సెక్యూరిటీలు. భారత ప్రభుత్వ రుణాలు 4 1/2 శాతం (1985) 98-00 4 1/2 శాతం (1986) 99-90 మద్రాసు ప్రభుత్వరుణాలు 4 1/4 శాతం (1970) 92-80, 4 1/4 శాతం (1972) 88-00 4 1/2 శాతం (1974) 87-50.

బ్యాంకులు:- ఇండియన్ బ్యాంకు 147-50, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు 137-00, పంజాబ్ నేషనల్ బ్యాంకు 19-87.

మగర్స్.-ఆంధ్రా 10-70, కాపేర్ 85-00, ఇ.ఐ.డి 27-00 కె.సి.పి. 20-50, మైసూరు 16-25.

రబ్బర్స్ -కైలాస్ 4-65, మలంకరా 16-15, రాజగిరి 23-55. వైకుంఠం 34-20.

టీ:-దేవషోలా 28-50, హైలెబూరియా 18-12 హైల్యాండ్ 14-92 వాల్‌ముఖ్ 24-75, పార్క్‌సైడ్ 28-72, ఫిర్ మెడ్ 28-25, యునైటెడ్ సిలగిరి 18-25.

కాఫీ: - కాఫిల్యాండ్స్ 17-00. రాజేంద్ర 11-75

చెక్ స్టయిల్స్:- బెంగుళూరు వుల్‌వెన్స్ 245-00, బకింగ్‌హామ్స్ 285-00 కోయంబత్తూరు కాటన్ 145-00, కోయంబత్తూరు పవోనిర్ 175-00 ధనలక్ష్మి 172-00, మెట్టూరు 179-00 ప్రీమియర్ 248-00 రాజలక్ష్మి 68-00. వసంత 188-00 వెంకటేశ్వ 134-00.

సిమెంట్స్:- బరిస్సా 10-20.

కెమికల్స్:- ఫ్యాక్ట్స్ 4-40. తిరువాన్కూరు కెమికల్స్ 17-62

ట్రాన్స్పోర్టేషన్:- స్టాండర్డ్ మోటార్స్ 10-00. ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్స్ 158-00.

మిశ్రమజాబితా:- బిన్ని 252-00, కార్బొరండమ్ 65-00. మద్రాస్ రబ్బర్ 6-20.

యూనిట్ రేటు

బొంబాయి, ఫిబ్రవరి 8

రేపటి రోజున (ఫిబ్రవరి 4వ తేదీ) యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా యూనిట్ రేటు:

అమ్మకపురేట్ 10-15.

తిరిగి కొనుగోలుధర 10-00.

హైదరాబాదుస్టాక్ ఎక్స్ఛేంజి

హైదరాబాదు ఫిబ్రవరి 2

ఈ వారంలో నేటికి మూడవ రోజు నేడుకూడా హైదరాబాద్ స్టాక్ మార్కెట్‌లో దోరణి మందకొడిగా ఉండి వ్యాపారంపేమీ జరగలేదు.

ముగింపుధరలు (ఫిబ్రవరి 2)

ఆస్బెస్టాస్ వాటాల జాబితా:-

టెక్ స్టయిల్ 44-00 ఆజమ్‌జాహి 44-00 డి.సి.ఎం. 72-50 ఎస్.ఎస్.కె 1-37 సర్ సిల్క్ 4-87 ఉస్మాన్ వాహిద్ 44-00 మార్కర్ లిమిటెడ్ 10-00 అమ్మన్ సూర్ స్పిన్నింగ్ 100-00 కమర్ టెక్ స్టయిల్స్ 100-00 అలంకార్ స్పిన్నింగ్ 10-00 విజయ స్పిన్నింగ్ 5-00 ఆంధ్రా కాటన్ 50-00

పేపర్స్:- సర్వార్ పేపర్ 11-00

సుగర్స్:- నిజామ్ సుగర్ 98-40

కెమికల్స్:- కెమికల్ అండ్ ఫార్మా సూటికల్స్ 15-00. కెమికల్ పెస్టిసైడర్స్ 7-60. బరోడా కెమికల్ అండ్ పెస్టిసైడ్స్ 4-40 కోరమాండల్ పెస్టిసైడర్స్ 10-12 హిందుస్తాన్ హోలిమర్స్ 100-00 హిందుస్తాన్ హోలిమర్స్ కొత్తభాగం కొత్తగా చేర్చినది 50.00

మిశ్రమ జాబితా:-

సింగరేణి కాలరీస్ 5-40. వజీర్ సుల్తాన్ టొబాకో 32-25 సుందరమ్ ఫాస్టనర్స్ 10-00 రోలర్ ఫ్లోర్ 5-75 ఆస్బెస్టాస్ సిమెంట్ 37-00. పోటరీస్ 12-00 పన్నమ్ సిమెంట్ 100-00 ఇండియన్ డెటోనేటర్స్ 100-00 ఇండియన్ డెటోనేటర్స్ కొత్తభాగం చేర్చినది. 50-00 ఆటోపిన్ లిమిటెడ్. 40-00

ఇంజినీరింగ్స్:- ఆల్విన్ మెటల్ 10-25 హైదరాబాదు కన్‌స్ట్రక్షన్ 20-00 హైదరాబాదు కన్‌స్ట్రక్షన్ కొత్తభాగం చేర్చినది 7-50 మోపెడ్స్ ఇండియా 10-00 ఆంధ్రా పొండ్రి 10-00

గవర్నమెంట్ సెక్యూరిటీలు:- ఆంధ్రప్రదేశ్ రుణాలు 4 3/4 శాతం (1976) 88-00 4 1/2 శాతం (1974) 88-00 4 3/4 శాతం (1970) 88-00 (1972) 88-00 4 శాతం (1967) 94-00 (1969) 94-00 1969) 92-00, (1971) 86-00 5 1/2 శాతం (1977) 93-00, హైదరాబాద్ స్టేట్ రుణాలు 4 శాతం 1967) 97-00 (1968) 97-00. విద్యుచ్ఛక్తి బాండ్లు (ఆంధ్రప్రదేశ్) 4 1/4 శాతం (1970) 92-00. 4 3/4 శాతం (1975) 94-00 5 శాతం (1978) 98-00

డిబెంచర్లు:- తుంగభద్రా ఇండస్ట్రీస్ 7 శాతం (1974) 900-00.

ప్రిఫరెన్స్ వాటాలు:- నిజామ్ సుగర్ 5 శాతం 18-75 నిజామ్ సుగర్ 4 శాతం 15-00 అర్బూర్ పేపర్ 6 శాతం 82-76, పేపర్ మిల్స్ 6 శాతం 125-00. వజీర్ సుల్తాన్ 7 శాతం 87-50 పన్నమ్ సిమెంట్ 9.8 శాతం 100-00 ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 9.8 శాతం 100-00 సూర్యలక్ష్మి కాటన్ 9.5 శాతం 10-00 వెన్‌గన్ టెక్ స్టయిల్స్ 9.5 శాతం 100-00 ఆంధ్రా పొండ్రి 9.5 శాతం 100-00 తెలంగాణా స్పిన్నింగ్ 9.8 శాతం 10-00 విజయ స్పిన్నింగ్ 9.5 శాతం 50-00 ఆంధ్రా కాటన్ మిల్స్ 9.5 శాతం 50-00

రైల్వేలు:- ఎస్.ఎస్. రైల్వే 5 శాతం 210-00. ఎస్ ఎస్. రైల్వే 6 శాతం 220-00

నూనెగింజల మార్కెట్

హైదరాబాద్, ఫిబ్రవరి 8

రెడీధరలు,-

అముదాలు 109-50,

అముదం 28-75,

వేరుసెనగ 134-00

వేరుసెనగ నూనె 83-75,

వేరుసెనగ పేకు 38-00

కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజి

కలకత్తా ఫిబ్రవరి 8

కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజి వ్యాపారంలో నేడు ధరలు కొంచెం పెరుగుదల చూపాయి. బ్యాంకురేటు హెచ్చింపబడగలదనే వదంతులు ఈ పెరుగుదలకు కొంత కారణము.

ముగింపుధరలు

(ఫిబ్రవరి 8)

క్లియర్డ్ సెక్యూరిటీలు:-బిల్లు 28-75 డన్‌లప్ రబ్బర్ 20-62. గెస్టకీన్ విలియమ్స్ 17-87 హిందుస్తాన్ మోటార్ 14-84. హౌరా 14-32 ఇండియన్ అల్యూమినియమ్ 25-06 ఇండియన్ లరన్ 24-00 కాటన్ 6-69 ఇండియన్ కాపర్ 2-60. కేశోరామ్ ఇండస్ట్రీస్ 20-05 బరిస్సా సిమెంట్ 10-26. టరియంట్ పేపర్ 28-60 శాహ్‌టాస్ ఇండస్ట్రీస్ 7-75 టెక్ స్టయిల్స్ మెమినరి 20-50.

నాన్ క్లియర్డ్ సెక్యూరిటీలు:- 3 శాతం (1966) 54-0 4 శాతం రుణం (1972 94-35. 4 శాతం (1980) 84-80. 4 శాతం వెస్ట్ బెంగాల్ రుణం (1971) 92-45.

కాటన్:- న్యూవిక్టోరియా 0-72 జనవరి:- చంపానీ 14-75. కమర్‌హాటి 132-00. న్యూసెంట్రల్ 6-31.

ఇంజనీరింగ్స్:- మెపినరి మాన్సు 18-12 మార్షల్స్ 2-87

మిశ్రమజాబితా - నెటల్ కార్బొరేషన్ 5-19. ఎడ్వాన్సిమినర్స్ 12-81. సోన్ వ్యాలీ 3-00 ఇండియన్ ఎక్స్‌ప్లోజివ్స్ 22-37 అల్యూమినియమ్ కార్పొరేషన్ 9-87. అసోసియేటెడ్ హోటల్స్ 9-25 బాల్మర్ లారీ 168-00 భారతనిధి 4-37 గుడ్ ఇయర్ 18-62, హిందుస్తాన్ అలూమినియమ్ 13-12 హిందుస్తాన్ డెవలప్‌మెంట్ 4-00 హిందుస్తాన్ స్టీల్ 20-50 ఇండియల్ టూరిజం 2-82 పిలిప్స్ ఇండియా 3-04 యూనియన్ కార్బైడ్ 3-50 యూనివర్సల్ కేబుల్ 10-12 బాల్ పోర్డ్ 4-00 సిక్ గ్లాస్ 2-81 ఇండియా స్టీమ్ పిస్ 5-30

సుగర్స్:- దాల్మియా 10-60 రామ్ సుగర్ 22-50 ఇండియన్ సుగర్ 7-20 తుల్సిపూర్ 7.04

టీ:- ఫ్రిక్ కోలా 100-00 లాడ్ మడ్ 13-81 తిత్‌పూర్ 11-87.

ప్రిఫరెన్స్ వాటాలు:- ఆగ్ ఇండియా 88-50 టీటా మడ్ పేపర్ 4-25.

నూనెగింజల మార్కెట్

బొంబాయి ఫిబ్రవరి 8

అముదాలు (ఏప్రిల్ ప్రారంభ ధర 101-62 కనిష్ఠ ధర 101-12 గరిష్ఠ ధర 102-37 ముగింపు ధర 102-12.

వేరుసెనగ రెడీ 79-00.

వేరుసెనగ నూనె రెడీ 84-00

అవిసెలు (ఏప్రిల్) 118-00

కలకత్తాలో వెండి ధర పెరుగుదల

కలకత్తా ఫిబ్రవరి 8

కలకత్తా మార్కెట్‌లో వెండి ధర నేడు విపరీతంగా పెరిగి ఒకకొత్త రికార్డు స్థాపించింది. కిలో గ్రామ్ వెండి ధర 851-00 నుండి 875-00 కు పెరిగింది. వెండి సప్లయి కొరతగా ఉండడం వచ్చే పెళ్ళి ముహూర్తాల అవసరాలు వెండి ధర ఈ విధంగా ఒక్కసారి పెరగడానికి కారణమని వాణిజ్య వర్గాలవారి వద్ద తెలుస్తున్నది.

నగరమార్కెట్

కె.జయప్రకాశ్ రామ్‌అండ్ కంపెనీ

ఫోన్: 41255

100కిలో గ్రాముల మూకం

గురువారం, 3-2-1966

పసుపు	90-00	180-00
కందులు	78-00	84-00
ఎర్రకందులు చి	70-00	78-00
పెసలు	90-00	92-00
మినుములు	78-00	88-00
శనగలు	115-00	116-00
ఉలవలు	61-00	64-00
బెల్లం	88-00	48-00
మిర్చి	140-00	280-00
చింతపండు	100-00	120-00
ఉల్లిగడ్డ	18-00	25-00
గోధుమలు	180-00	185-00
ఎర్రగోధుమలు	120-00	125-00
మక్క గోధుమలు	120-00	130-00
కుసుమలు	98-00	100-00
నువ్వులు	160-00	190-00
యిలాతిపలకుచి	180-00	186-00
పెం బస్తా	180-00	190-00
అముదాలు	100-00	105-00
ప్రత్తిగింజలు	64-00	65-00
పెద్దకందిపప్పు	108-00	111-00
చిన్నకందిపప్పు	99-00	101-00
మినప పప్పు	102-00	104-00
పెసరపప్పు	118-00	120-00
పిరిపెసరపప్పు	75-00	85-00
ధనియాలు	200-00	250-00
చింతగింజలతొలగింపు	120-00	125-00
నూనె (10కిలోలు)	84-00	

బొంబాయి మార్కెట్

గురువారం, 3-2-1966

కెండి రెడి	897-00
లవంగాలు	897-00
పుదీన	91-00
పాదరసం	8200
కర్పూరం	27-00
మిరియాలు	209-00
కొబ్బరి నూనె	51-25

నూనెగింజలు రెడి

వేరుసెనగ పెద్దవి	79-50
నిజా	80-50
కోరమాండల్ రెడి	82-00
అవిసె చిన్నవి	62-50
అవిసె పెద్దవి రెడి	64 00
అవిసెనూనె రెడి	88.90
అముదాలు (మద్రాసీ)	50-00
అముదాలు పెద్దవి	49-55
వేరుసెనగ నూనె	88-90
అముదం (మొదటి)	24-00
అముదం (రెండవ)	22-00

రాష్ట్రపతి కాంస్య విగ్రహం

చెకోస్లోవేకియా మంత్రి బహూకరణ

న్యూఢిల్లీ. ఫిబ్రవరి 8

చెకోస్లోవేకియా సోషలిస్టు రిపబ్లిక్ ప్రభుత్వంలో సంస్కృతి విద్యాశాఖల మంత్రి డాక్టర్ జిరి హాజెక్ భారత రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ విగ్రహాన్ని, భారత రాయబారి శ్రీ ఎం.సి. మాథూర్‌కు నిన్న బహూకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ హాజెక్ భారతదేశపు నాయకత్వాన్ని గొప్పగా ప్రశంసించారు. [illegible] ప్రధాన మంత్రి శాస్త్రి హఠాత్తుగా మరణించినందుకు ఆయన తీవ్ర సంతాపం వెలిబుచ్చారు. శ్రీమతి ఇందిరా గాంధీ ప్రధాని మంత్రిగా ఎన్నికైనందుకు డాక్టర్ హాజెక్ సంతోషం వెలిబుచ్చారు.

కాంస్య విగ్రహం బహూకరించినందుకు భారత రాయబారి శ్రీ ఎం. సి. మాథూర్ కృతజ్ఞత తెలియచేశారు.

చెవి వ్యాధుల చికిత్సపై లండన్ డాక్టర్ ప్రసంగం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్. ఫిబ్రవరి 8

వివిధ రకాల చెవుడు, వాటి చికిత్సా పద్ధతుల గురించి లండన్ బధిర వ్యాధుల ఇన్‌స్టిట్యూట్ డీన్ డాక్టర్ మాక్స్ వెల్ ఎల్లిస్ నేడిక్కడ ఉస్మానియా మెడికల్ కాలేజీలో ప్రసంగించారు.

ఒరిస్సా ప్రభుత్వ వైద్యశాఖ మాజీ డైరెక్టర్, లెఫ్టినెంట్ కర్నల్ పాపట్ పర్యాటు చేసిన ఉపన్యాసాలలో ఇది తొలి ఉపన్యాసం.

చెవుడు దశలలో ఒకటైన "ఓటోస్క్లెరోసిస్" వ్యాధి చికిత్స గురించి డాక్టర్ ఎల్లిస్ సవివరంగా సుదీర్ఘంగా అపరేటింగ్ మైక్రోస్కోప్‌ను కనిపెట్టడంతో చికిత్సా విధానంలో గొప్ప మార్పు వచ్చినదని ఆయన చెప్పారు.

పిల్లలలో చెవుడు లక్షణాలను కనిపెట్టి, వారికి శ్రవణేంద్రియం గురించి తగిన శిక్షణ ఇవ్వడం అత్యావశ్యకమని నొక్కి చెబుతూ ఈ సందర్భంలో వైద్య సలహాలు ఇవ్వడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం అభిలషణీయమని చెప్పారు.

రాష్ట్ర వైద్యశాఖ డైరెక్టర్ డా॥ టి.ఎ. అబ్దుల్ ఖాదర్ ముఖ్యఅతిథికి అంతకుముందు స్వాగతం చెబుతూ శ్రవణేంద్రియవ్యాధుల చికిత్సకు ప్రత్యేక కేంద్రాన్ని హైదరాబాద్‌లో నెలకొల్పదలచినట్టు తెలిపారు.

ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఇఎన్‌టి. విభాగం ప్రొఫేసర్ డాక్టర్ ఎ.వి.ఎస్. రావు, డాక్టర్ ఎల్లిస్‌ను సభ్యులకు పరిచయం చేసారు.

హైదర్‌బస్తీలో గీతా ప్రవచనం

సికిందరాబాద్. ఫిబ్రవరి 8

హైదర్‌బస్తీలోని శ్రీ సత్యబాలా యణస్వామివారి ఆలయంలో శ్రీ శిష్టా వెంకటసుబ్బారావు ఈనెల 1వ తేదీనుండి గీతా ప్రవచనం చెప్తున్నారు ఈ కార్యక్రమం రాత్రి 8 గంటలనుండి 9-45ల వరకు జరుగుతుంది. ఆయన తమ ప్రవచనాలలో నైతిక, ఆధ్యాత్మిక విషయాలను వివరిస్తున్నారు శ్రీ రావుగారి ఉపన్యాసాలు వచ్చేనెల 8వ తేదీ వరకు కొనసాగుతాయి.

ఉర్దూ పత్రికపై నిషేధం

న్యూఢిల్లి, ఫిబ్రవరి 8

1965 అక్టోబర్ 22 నుంచి డిసెంబర్ 19వ తేదీవరకు ప్రచురించబడిన "ఏషియా" ఉర్దూ పత్రిక ప్రతులను భారత ప్రభుత్వం, 1962వ సంవత్సరపు భారత రక్షణ నిబంధనల క్రింద, స్వాధీనపరచుకుంది.

ఈ పత్రిక సంపాదకుడు శ్రీ అదిల్ జలీల్ కఫీల్ అదీఫ్, 161 గూచ్ స్ట్రీట్ వర్మింగ్‌హోం-5 (ఇంగ్లండు) నుంచిపాక్ పబ్లిషర్సువారు ఈ పత్రికను ప్రచురిస్తున్నారు.

భారత ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వు ప్రకారం ఈ పత్రికను విక్రయించడం లేదా పంచిపెట్టడం నిషేధించబడింది. దీనిలోని భాగాలనుగానీ దీని తర్జుమాలనుగానీ ప్రచురించరాదు. ఈ పత్రిక ప్రతిని కలిగివున్నవారు స్థానికపోలీసు అధికారులకు దాన్ని అందచేయాలని కూడా ఈ ఉత్తరవులో ఆదేశించబడింది.

గ్రామీణ విద్యుదీకరణ పథకాలకు ప్రాధాన్యం

ప్లానింగ్‌కమిషన్ ఉపసంఘం సిఫార్సులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

విద్యుత్ సౌకర్యాలను కల్పించడంలో ప్రాంతీయ ప్రాధాన్యాలను సుస్పష్టంగా నిర్దేశించాలని, గ్రామీణ విద్యుదీకరణ కార్యక్రమాన్ని నిర్వహించడంలో యీ ప్రాధాన్య క్రమాన్ని పాటించాలని గ్రామీణవిద్యుదీకరణ పథకాలను అమలు జరిపేదుకు బడ్జెటులో ప్రత్యేకంగా సొమ్ము కేటాయించాలని రాష్ట్రమంత్రి దృష్టిలో వుంచుకుంటూ విద్యుత్పరపరా సౌకర్యాన్ని విస్తృతం చేయాలని సూచనలు జరిగాయి.

ప్రణాళికా సంఘానికి చెందిన కార్యక్రమ సమీక్షక సంఘం దేశంలో వివిధ ప్రాంతాలలో గ్రామీణ విద్యుదీకరణ కార్యక్రమం పాదించిన ప్రగతిని 1961-62 తో సమగ్రంగా సమీక్షించి సమర్పించిన నివేదికలో పై సూచనలు పొందుపరచబడ్డాయి.

దాదాపు 877 పుటలుగల యీనివేదికలో గ్రామీణ విద్యుదీకరణ పథకాలు, రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలుల ఆర్థికస్థితి గ్రామీణ విద్యుదీకరణపై ప్రభుత్వం విధానం సమీక్ష వ్యవస్థ నిర్వహణలకు సంబంధించిన సమస్యలూ ఈ పథకాల ప్రగతి గ్రామసీమలలో విద్యుత్తు వాడకం గ్రామీణ జనాభాకుప్రయోజనాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావం. విద్యుత్సౌకర్యం వాడుకున్నందుకు ఛార్జీలు-యీ మొదలైన అంశాలనుగురించి పరిశీలన జరిగింది 16 రాష్ట్రాలలో జరిగిన క్షేత్ర పరిశీలనను బట్టి యీ నివేదిక రూపొందించబడింది. 26జిల్లాలలో సుమారు 201 గ్రామాలకు చెందిన 2460 కుటుంబాలనుంచి యిందుకు సమాచారం సేకరించబడింది.

గ్రామీణ విద్యుదీకరణ పథకాలను అమలుజరపడంలో వెనుకబడిన ప్రాంతాలకు ప్రాధాన్య చూపే పద్ధతి మద్రాసు, మైసూరు, పంజాబు రాష్ట్రాలలోనే అనుసరించబడుతోందనీ తక్కిన రాష్ట్రాలుకూడా యీ పద్ధతిని అనుసరించాలనీ యీ నివేదికలో సూచించబడింది.

చాలా రాష్ట్ర ప్రభుత్వాలు ఎలక్ట్రిసిటీ బోర్డులను ఏర్పాటు చేయడంలో జాప్యం చేయడం కారణంగా గ్రామీణ విద్యుదీకరణ పథకాల ప్రగతి కుంటుపడిందని యీ నివేదికలో పేర్కొన్నారు ఈ బోర్డులకు తగినంత నిధులు లేకపోవడంవల్ల కూడా యీ పథకాల ప్రగతి మందగిస్తోందని అందువల్ల వాటికి మరింత ఉదారంగా ఆర్థిక సహాయం చేయాలనీ యీ సంఘం సూచించింది.

వ్యవసాయ భూములు ఎక్కువగా వున్న ప్రాంతాలలో విద్యుచ్ఛక్తి పారుకల్పన కృషిని సమగ్రరూపంలో నిర్వహించాలనన్న విషయాన్ని విద్యుచ్ఛక్తిబోర్డులు విస్మరించాయనీ అవిభక్తంగా జరిగివున్నట్లయితే బహుళ ప్రయోజనకరంకా వుండేదని యీ నివేదికలో పేర్కొనబడింది.

జిల్లాలలో విద్యుచ్ఛక్తి సౌకర్యాల కల్పన కార్యక్రమం అ ప్రాంతపు అభివృద్ధి ప్రణాళికల కృషిలో అంతర్భాగంగా చేపట్టే విషయంలో అనేక రాష్ట్రాలలో ఎత్తిచూపిన అలవ్యత్యాసాలనూ వివిధ శాఖలతో సమన్వయం కొరవడడం వల్ల ఆలస్యమవ్వడం వంటివాటి మధ్యలో ఈ సమన్వయం కొనసాగాలనీ ఈ నివేదికలో సూచించబడింది.

గ్రామ విద్యుచ్ఛక్తి కార్యక్రమాలవిషయంలో, విద్యుచ్ఛక్తి పంపిణీ సంస్థలలో పంపాదకులకు సంబంధం వుండాలన్న అభిప్రాయమే పాజ్యాలలో ఎక్కువగా వెల్లడి అయినదనీ, విద్యుచ్ఛక్తి సౌకర్యాలు పొందేవారికి ఆ ప్రయోజనాలు కలగడంలో ఎటువంటి ఆలస్యం జరగకుండా, పాలకయంత్రాంగం ద్వారా సమన్వయాన్ని సాధించవల్సి వున్నదనీ కూడ ఈ నివేదికలో సూచించారు.

గ్రామ విద్యుచ్ఛక్తి కార్యక్రమంలోగడ 5001-10,000 మధ్య జనాభాగల గ్రామాలకే పరిమితమై వుండేదనీ అంతటి జనాభాగల గ్రామాలలో నూటికి 55 గ్రామాలకూ, తక్కువ జనాభాగల వాటిలో నూటికి 4 గ్రామాలకు మాత్రమే కల్పించబడేదనీ, గ్రామాలకు ఇళ్ళకూ విద్యుచ్ఛక్తి సౌకర్యాలకల్పనలోనూ, వెయ్యిమంది జనాభాకు లభింపచేసే విద్యుచ్ఛక్తి విషయంలోనూ మిగిలిన రాష్ట్రాల కంటె మంచాసుదే ప్రథమ స్థానమనీ, కేరళ, పంజాబు మైసూరు రాష్ట్రాలకు అనంతర స్థానం లభించినదనీ యిందులో తెలియచేశారు.

విద్యుచ్ఛక్తి వాడకంచార్లలో వ్యవసాయ చారులదే ప్రథమ స్థానమనీ వ్యవసాయ చారులు సూటికి 44 మంది ఈ నివేదికలో చెప్పడంజరిగింది.

పెద్ద రైతులందరూ విద్యుచ్ఛక్తి పంపు సెట్ల ఏర్పాటు చేసుకున్నారనీ, విద్యుచ్ఛక్తి సౌకర్యాల కల్పన ఫలితంగా కుటుంబానికి సగటున 3.81 ఎకరాలను సాగులోకి తేవడం జరిగినదనీ, పరిశ్రమల విషయంలో, మూడింట నాలుగు వంతుల పరిశ్రమలు విద్యుచ్ఛక్తి సౌకర్యాల కల్పన తర్వాత ప్రారంభించబడినవేననీ, గ్రామ ప్రాంతాలలో విద్యుచ్ఛక్తి పథకాల సత్వర నిర్వహణకు కొన్ని చర్యలను సూచించారు.

చిక్కడ్‌పల్లి వంతెనను వెడల్పు చేసేపని వచ్చేమార్చిలోగా పూర్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఫిబ్రవరి 8

చిక్కడపల్లి వంతెనను వెడల్పుచేసే కార్యక్రమం వచ్చే మార్చి నెలకు ముగుస్తుంది

వెడల్పు చేసాక ఇది నగరంలో కెల్లా వెడల్పులో రెండవ పెద్ద వంతెన అవుతుంది నగరంలో అన్నింటికంటె పెడలైన వంతెన మూసీనది పైగల నయాపూల్

చిక్కడిపల్లి వంతెనను వెడల్పు చేసాక ఇప్పటి ట్రాఫిక్ ఏర్పాట్లు మారవచ్చు.

అదే వంతెనపై చిక్కడ్‌పల్లి వారాయణగూడా మధ్య రాకపోకకు కూడా అవకాశం ఉంటుంది. అప్పుడు చిక్కడపల్లి నుండి నారాయణగూడా వెళ్లడానికి దుట్టూతిరిగి వర్కత్‌పురా మీదుగా వెళ్ళవలసి వస్తున్నది.

జాతీయ రహదారుల నిర్వహణ బాధ్యతపై పరిశీలనకు కమిటీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఫిబ్రవరి 8

పట్టణ ప్రాంతాల గుండా పోయే జాతీయ రహదారులకు సంబంధించిన విషయాలను ఎలరుచూడాలనే అంశాన్ని పరిశీలించే నిమిత్తం ముగ్గురు మంత్రులతో కూడిన ఒక కమిటీని ఏర్పాటు చేయాలని సంకల్పించినట్టు పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ టి. వి. రాఘవులు నేడు ఇక్కడ చెప్పుకొచ్చారు.

ప్రస్తుతం ఈ రోడ్లు జాగోగుల విషయాన్ని మున్సిపాలిటీలే చూస్తున్నాయి అవ్యయాన్ని పబ్లిక్ వర్క్సుశాఖమాత్రమే భరించగలదనీ కాబట్టి ఆ రోడ్లకుసంబంధించిన విషయాలను ఆశాఖే చూడాలని మున్సిపాలిటీలు కోరాయనీ మంత్రి చెప్పారు. మున్సిపాలిటీల అభ్యర్థనను పరిశీలించేనిమిత్తం పబ్లిక్ వర్క్స్ పంచాయతీరాజ్ మున్సిపల్ పరిపాలనాశాఖల మంత్రులతో ఈ కమిటిని ఏర్పాటుచేయాలని సంకల్పించడంజరిగిందని పత్రికా విలేఖరులతో సంభాషిస్తూ ఆయన వివరించారు.

గోదావరిపై రోడ్డు రైలు వంతెనను నిర్మించే బదులుకాజీపేట వద్దనే మరోబ్రిడ్జి నిర్మించాలనియనుకున్నారు రైలు రోడ్డుబ్రిడ్జి వెడల్పు 18అడుగులు మాత్రమే ఉంటుంది దానిలో మళ్ళీ మూడుఅడుగులపుట్ పాత్ (కాలిబాటలు) దక్కపోతుంది. అప్పుడు ఇరుకుమయంలో బస్సులు మొదలైనవి రావడానికి పోవడానికి స్థలం ఉండదని ఆయన చెప్పారు

దేవరకొండ్లవద్ద నిర్మించే బ్యారేజీ వద్ద మరోరోడ్డు బ్రిడ్జి నిర్మించి దాని నిర్మించవచ్చని ఆయన అన్నారు. ఈ మార్గంలో రద్దీఎక్కువ అవుతున్నదృష్ట్యా అబ్రిడ్జికూడా అవసరమేనని ఆయన వివరించారు.

గోదావరిపై రైలు రోడ్డు బ్రిడ్జి నిర్మించాలని, రాష్ట్రప్రభుత్వం గట్టిగా కోరిన కారణంగా దానికయ్యే వ్యయంలో కోటి రూపాయలు ఇవ్వడానికి కేంద్రం అంగీకరించింది. ఈబ్రిడ్జి వద్దకు రోడ్డు వేయడానికి రాష్ట్రప్రభుత్వానికి మరికోటిన్నరరూపాయలు వ్యయమవుతుంది ప్రత్యేకంగా రోడ్డుబ్రిడ్జి నిర్మించాలంటే కాలుగుకోట్ల రూపాయలు వ్యయమవుతుందని అంచనా వేసారు.

రోడ్డు బ్రిడ్జి విడిగా నిర్మించి నప్పటికీ కేంద్ర ప్రభుత్వం కోటి రుపాయలు ఇవ్వగలదనీ మిగతా మూడు కోట్ల రుపాయలు ఇతరత్రా సేకరించగలమనీ పబ్లిక్ వర్క్స్ మంత్రి విశ్వాసం ప్రకటించారు.

సుళ్ళూరుపేటలో ఆయుర్వేదవైద్యశాలకు ప్రారంభోత్సవం

సుళ్ళూరుపేట. ఫిబ్రవరి 8

వాణిజ్య పరిశ్రమలశాఖ విజయవాడ ప్రాంతీయ జాయింటు డైరెక్టరు శ్రీ కె. అప్పారావు ఇక్కడ నాలుగు రోజుల క్రితం సుళ్ళూరు పంచాయతికి చెందిన ఆయుర్వేద వైద్యశాలకు ప్రారంభోత్సవం జరిపారు. కాలుగువేల రూపాయల వ్యయంతో భవన నిర్మాణం జరిగింది. గ్రామ పంచాయతి నిధుల నుండి ఈ వైద్యశాలకు 2 వేల రూపాయల మందులు సరఫరా చేయబడినాయి.

పంచాయతికి చెందిన బాలల ధర్మేటర్‌కు సినిమానటుడు రాజనాల ప్రారంభోత్సవం జరిపారు.

ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన బహిరంగ సభకు సర్పంచ్ శ్రీ కె. రాజగోపాల్ శెట్టి అధ్యక్షత వహించారు. ప్రధాన అతిథికి అయన స్వాగతం చెప్పుతూ, ఒక విజ్ఞాపనపత్రం సమర్పించారు. పంచాయతి ప్రాంతంలో 40 మైళ్లుపొడవున సముద్ర తీరం ఉన్నందున ఆధునిక సౌకర్యాలు గల మత్స్య పరిశ్రమాభివృద్ధి కేంద్రం ఏర్పాటు చేయాలని చేపలుపట్టడానికి ఉపకరించే ఆధునిక నావలు సరఫరా చేయాలని విజ్ఞప్తిచేశారు. ఈ ప్రాంతంలో సున్నం, తిప్పం ఉప్పు లభిస్తుంది కాబట్టి ప్రభుత్వ యాజమాన్యరంగంలో కొన్ని పరిశ్రమలు స్థాపించడం వల్ల పారిశ్రామికరంగంలో కూడా తగిన సాంకేతిక సహాయంతో అనుబంధ పరిశ్రమలు స్థాపించడానికి వీలుకలుగుతుందనిఆయన సూచించారు

ఆయుర్వేద వైద్యశాలను నెలకొల్పినందుకు శ్రీ ఆప్పారావు సంతృప్తిని ప్రకటిస్తూ ఆయుర్వేద ఔషధాలుతయారు చేయడానికి ఒక ఔషధ నిర్మాణసంస్థను కూడా స్థాపించాలని చెప్పారు.

రాజనాలకు సన్మానం

స్థానిక కళామందిర్ తరపున సినిమా నటుడు రాజనాలను సన్మానించారు. ఈ సందర్భంలో రాజనాల ప్రసంగిస్తూ తన సొంత ఊళ్లలో కూడా సన్మానం జరిగినందుకు గర్విస్తున్నానని చెప్పారు. సామాన్య ప్రజలకు నాటకాలు సినిమాలే ప్రధానమై

భారత విదేశాంగ విధానం

(2వ పేజీ తరువాయి)

సంభవించినప్పుడు ఒక నిర్ణయానికి వచ్చేముందు మన దేశాన్ని ప్రధానాంశాలను దృష్టిలో పెట్టుకోవాలి.

దక్షిణ వియత్నామ్ పోరాటం మన విదేశాంగ విధాన నిర్ణయానికి పుదా హరణగా తీసుకోవచ్చు. అక్కడ అమెరికా-రష్యాలు రెండు కూటములుగా ఆయా దేశాల మద్దతుతో వారివారి విలువల మనుగడకు పోరాడుకొంటున్నారు. రష్యా వారు శాంతియుతంగా తమ ప్రభావాన్ని ప్రసరింప జేయవచ్చునని సైనిక బలం ద్వారానే ఆ యింపే రోజులు పోయాయని గుర్తించారు. కాలాన్ని గుణంగా అమెరికా కంటె కమ్యూనిస్టు చైనా వలన తన కెక్కువ ప్రమాదం వున్నట్టు రష్యా గుర్తిస్తుంది ఫలితంగా ఆగ్నేయాసియాలో రష్యా రెండు స్థాయిలలో కృషి చేస్తున్నది. అమెరికా చైనాలను వెనక్కు నెట్టి తన పలుకుబడిని పెంచుకోవటం తద్వారా ఆసియా దేశాలను అమెరికా చైనాలకు దూరంగా పెట్టి వారితో తానున్నేహాన్ని బంధాలను పెంచుకొంటున్నది ఇక్కడ తన వ్యతిరేకులలో అమెరికానే రష్యా వరోధంగా బలపరచటం గమనించదగిన విషయం. రష్యాకు కావలసింది సైనికంగా, రాజకీయంగా, బలహీనమైన కమ్యూనిస్టు చైనాగాని, కమ్యూనిస్టేతర దేశంగాదు. ఇండియా అమెరికాలు ఆగ్నేయాసియాలో బలపడకూడా చైనా బలహీనపడటం కష్టం రష్యాకు ఇదొక కష్టమైన సమస్య. దీనికి యిలా సంతృప్తికరమైన సమాధానం కనపడటంలేదు.

కమ్యూనిస్టుచైనా విప్లవాత్మక నియంతృత్వంతో దురాక్రమణదారుగా నరికి మించి తన ఉపద్రవాలుగావుండే దేశాలను ఏదో ఒకవిధంగా కబళించాలి అనే ధోరణితో వుండటంవల్ల భారత విదేశాంగ విధానానికి క్రొత్త రూపురేఖలు కావలసి వచ్చినయ్ ఆగ్నేయాసియాలో స్వేచ్ఛగావున్న దేశాలకు రెండే ప్రత్యామ్నాయాలువున్నాయి. వారు చైనాతో సంబంధాలు పెట్టుకొనితమ భవిష్యత్తును తామే చేతులారా వాళనం చేసుకోవాలి లేదా బలహీనత్వంగా చైనా సామ్రాజ్యాన్ని ఎదుర్కొనాలి ఇండియాతప్ప మరే దేశం యిలాంటి ఐక్యతను సాధించే అవకాశం లేదు. లేదా ఇండియాస్థానంలో అమెరికాఅయినా రావాలి. ఇలాజరగంటే. ఆగ్నేయాసియాలో శాంతి సుస్థిరతకు అవకాశంలేదు. కాని అమెరికా యీపని చేయాలంటే అటంకాలు చాలావున్నయ్. ఇక ఈ అవకాశాన్ని వినియోగించుకోవటం ఇండియాకు తప్పనిసరి. పైగా మనజాతీయావసరాల దృష్ట్యా కూడా తనని చేయకపోతే. క్రమేణా స్వేచ్ఛనుకోల్పోవటమే జరుగుతుంది

మనకు నేడు కావలసింది సుస్థిరమైన దేశం. ఆర్థికంగా సైనికంగా బలపడిన ప్రజాస్వామిక వ్యవస్థలు. అంతర్జాతీయ తీవ్ర విధానాలు తర్వాత ప్రాధాన్యత సహజస్థితి. కాశ్మీర్ వంటి సమస్యను కేవలం రాజకీయాదర్శాలతో వేగాక, దేశభద్రత దృష్ట్యా పరిశీలించాలి. ఏ దేశము తన సరిహద్దు ప్రాంతానికి స్వయం నిర్ణయాధికారాన్ని యివ్వజాలదు. దానివలన యితరులకు ఎంత కష్టమో నవేది తర్వాత మాట కాశ్మీర్ వల్ల యితర సరిహద్దు ప్రాంతాలు కూడా కట్టుదిట్టంగావుంటే తప్ప, భద్రత వుండనటానికి వీల్లేదు ఈ కట్టుదిట్టాలన్నీ చైనా కొరకేగాక, ఆగ్నేయాసియాను దృష్టిలో పెట్టుకొని కూడా చేయాల్సి వుంటుంది.

భారతదేశం తన రక్షణ పాటవాన్ని పెంపొందించుకుంటే చిన్న దేశాలకు ఉత్సాహాన్నివ్వటమేగాక అమెరికా-రష్యాలతో కూడా యితరేతరంగా సంబంధాలు పెట్టుకోవచ్చు మన జాతీయ విధానానికి భంగం వాటిల్లనంత వరకు వారినుండి సహాయాన్ని స్వీకరిస్తే తప్పేమీలేదు. ఇక చైనాను ఎదుర్కొనటానికి ఎవరిసహాయం ఎంతవరకు స్వీకరించాలనే సమస్యకు సమాధానంగా ఇండియా తన స్వయంశక్తిపై ఆధారపడవేయాలి దీనివలన అమెరికా-రష్యాలు ఇండియాతో స్నేహసంబంధాలను పెంపొందించుకుంటయ్. పైగా అది వారికే సుఖంకూడా

భారత విదేశాంగవిధానం ఆగ్నేయాసియా దేశాలను దృష్టిలో పెట్టుకొని ముందుచూపుతో నిర్వహించుకోవాలి. అంతమాత్రాన పొరుగువారితో సంబంధాలు తెంచుకోనక్కరలేదు పైగా పొరుగువారి స్వేచ్ఛావాదాన్ని అనుసరిస్తున్న ప్రజాస్వామిక ప్రాచ్య దేశాల్లో మనదే పెద్దదేశం. మన రాజకీయ సంస్థల్ని పెంపొందించుకోటంలో పొంచ్చుకోవాలి వృద్ధిలో వాళ్ళాత్మక ప్రభావాన్ని పొందితే తప్పేమీలేదు కనుక శాస్త్రీయంగా ఎలాంటి చిరాకులువున్నా పొరుగువారితో సంబంధాలు తెంచుకోవటం మనల్ని బలహీనపరచుకోటమే. ఇకభారత రక్షణ భద్రత సమస్య అనియాలో కమ్యూనిస్టేతర దేశాలతో ముఖ్యంగా జపాన్ లో. చైనా వీరితో. యిరాక చెప్పాలంటే ఒకవిధంగా ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ తోనూ ముడివడి వున్నది. ప్రాచ్యపాశ్చాత్య దేశాల మధ్య అనుబంధాన్ని పెంపొందించే దేశంగా మనం పరిణమించటానికి కూడా అవకాశాలున్నయ్ కనుక మన విదేశాంగ విధానం విస్తృతపరచి మనతో సంబంధంగల దేశాలకొరకు కూడా కృషి చేస్తూ, తద్వారా క్రమేణా మన ఆర్థికవిధానాన్ని కట్టుదిట్టం చేసుకోవచ్చు.

మన దేశీయ విధానాలతో ప్రాయికంగా అంగీకరించని అంగీకరించే దేశాలేవో జాగ్రత్తగా గుర్తించాలి జాతీయావసరాలు అన్నప్పుడు కేవలం నిత్యావసరాలేగాక. విలువలు దృష్టిలో పెట్టుకోవాలి అంటే నిరంకుశత్వ దేశంతో (కమ్యూనిస్టు మతరాజ్యం. సెక్యులర్ ఏ సిద్ధాంతాలూలేనిరాజ్యం) మనకుండే సంబంధాలు పరిమితంగాక తప్పదు ఏనాటికైనా ప్రజాస్వామిక-నియంతృత్వ దేశాల సంబంధాలలో తేడాలు మనకూ అన్వయిస్తాయి. కనుక పరిస్థితినినుపరిశీలిచి ఆయా దేశంతో ఎలాంటి సంబంధం పెట్టుకోవాలో మనం జాగ్రత్త పడాలి అమెరికా రష్యా, ఇంగ్లండ్ జపాన్ కమ్యూనిస్టుచైనా చైనాన్ లతో ఆయా పరిస్థితులదృష్ట్యా సంబంధాలు మార్చుకోవాలి

కమ్యూనిస్టుచైనాకు పాకిస్తాన్‌కు సంబంధాలు ఏర్పడటం కొంతతటస్థయంవలనే అంతమాత్రాన చైనా పాకిస్తాన్ లను ఒకేగాటిలో కట్టెయ్యకూడదు పాకిస్తాన్ మనకు తలనొప్పిగా పరిణమించింది చైనా పాకిస్తాన్‌లు కలసి యుద్ధానికివస్తే మన ప్రజాస్వామ్యానికి దెబ్బ. కనుక పాకిస్తాన్‌ను తటస్థం చేయటం మన విధానాలలో ఒకటికావాలి అంటే చైనాను రాజకీయంగా సైనికంగా అవసరమైతే ఎదుర్కొటానికి మనం సిద్ధపడటమే మార్గం

మనరక్షణ సమస్య

మన విదేశాంగ విధానానికి రక్షణ సమస్యకూ అవినాభావ సంబంధంవుంది నేటివరకూ మన ఆర్థిక. విదేశాంగ విధానం ఉద్వేగంతోనూ అత్యాహార్యా సదృశ్యంగానూ వున్నది కనుక పరైవ రక్షణ పాటవాన్ని పెంచుకోటం విదేశాంగ విధానానికి ఎంతోసహకరిస్తుంది.

1964 అక్టోబర్ నాటికి మనసైనిక, వైమానిక బలాలకు మూడు రెట్లు అదనంగా చైనా పెంపొందించింది. ఇక హిమాలయంలో తేడా మరీ జాస్తి. ఇండోచైనా, పాకిస్తాన్ దేశాలు కూడా చైనాతో కలిస్తే మనకూ వారికీ హిమాలయంలో అసలు పొత్తే వుండదు. కమ్యూనిస్టు చైనాను తక్షణమే వ్యతిరేకించాలంటే కొంతైనా స్నేహదేశాల నుండి మనకు సహాయం అవసరం, అలాంటిది అమెరికానుండే సంభవం. రష్యావేడుమనవట్లపాచుకూతితోవున్నా చైనాతో పోరాటానికిసహాయంచేయటం అసాధ్యం. తోటి కమ్యూనిస్టుదేశానికి వ్యతిరేకంగా మరొక కమ్యూనిస్టేతర దేశానికి సైనికసహాయంచేస్తే. పార్టీలో తిరుగుబాటువస్తే ప్రమాదం లేకపోలేదు. అంతేగాక, సాధన సామగ్రికి మించి రష్యాసహాయం మనకు అంతమంచిది కూడాకాదు. తూర్పుఐరోపాదేశాలలో రష్యావలన విముక్తి పొందిన దేశాలకు, బ్రిటన్ అమెరికాలవలన నాశీకరుల్ని ఓడించిన దేశాలకు నేడున్న తేడానుబట్టి మన పోలియట్ రష్యా అనుకూల వర్గం వారు గుణపాఠం నేర్చుకోవాలి.

కనుక నేడు మనం రష్యాతో సంబంధాలు తెంచుకోనక్కరలేకుండాపో, అమెరికాకు మరింత సన్నిహితం కావాలి అంటే అమెరికా కూటమిలో చేరమని అర్థంకాదు. మనం అమెరికాతో సన్నిహితం గావటం రష్యాకుఅప్రియమైనా పరవాలేదు. ఇంతవరకు మనకూ అమెరికాకు కేవలం దాతకూ పుచ్చుకునేవారికీ గల సంబంధంగానే వుంటున్నది దీనివలనే చైనా ప్రమాదాన్ని అవగాహన చేసుకోలేక పోటానికి కారణం. ఒకవేళ అర్థం చేసుకొంటే, అందుకు సిద్ధపడక పోటానికి సైనిక శక్తా లోపించిందన్న మాట అంటే నేటి విదేశాంగ విధానాలలో కాలా వాటిని తృప్తీకరించాల్సి వుంటుందన్న మాట

ఉదాహరణకు కాశ్మీర్ విషయం చూద్దాం. గత 18 సంవత్సరాల అనుభవాన్నిబట్టి ఒక వేళ కాశ్మీర్ సమస్య పాకిస్తాన్‌కు తృప్తికరంగా పరిష్కరించినా తక్షణమే మనతో పాకిస్తాన్, స్నేహంగా వుంటుందనేది అర్థరహితం ఇతర మనకూ వారికి పరిస్థితి చక్కబడాలి కనుక ఇండియా తప్పుచేసిందా ఒప్పుచేసిందా అనేది ప్రధానంకాదు రాజకీయాలలో ఏది సరైనది ఏది ఆచరణ యోగ్యమైనది అనేదే సమస్య. అవి రెండూ పొసగవు నేడు పాకిస్తాన్ మనతో సాంగత్యం గలిగి వుండటంగానీ తటస్థంగా వుండటంగానీ మనకు అనేక విధాల మంచిది చైనాతో పోరాటంలోనూ ఆగ్నేయాసియా సంబంధాలకు అది ఉపకరిస్తుంది చైనా ఈ విషయాన్నెప్పుడో గుర్తించింది మనమూ త్వరగా గుర్తించి చిన్న దేశాలనుండి చైనాను ఏకాకిని చేయాలి ఇలాంటి కృషి ప్రారంభిస్తే, అనుకున్నంత అలస్యం లేకుండానే కృతకృత్యులం కావాలం

ఇంకో దశాబ్దంలో చైనా అణుశక్తి రాజ్యమౌతుందని నిపుణుల అంచనా అప్పుడు మరలా పాకిస్తాన్ ద్వారాగాని సరాసరిగాని. అట్టిమేటం యిచ్చి అమెరికా మద్దతును సంపాదించుకు. ఒకవేళ మనకూ అణ్వాయుధాలు తయారుచేయ ప్రారంభించినా. ప్రస్తుతానికి అమెరికా సహాయం అవసరమౌతుంది. ఈ సందర్భంగా కాశ్మీర్ విషయాన్ని పాకిస్తాన్ చెప్పినట్లుగా పైకి సైట్ జరిపి పరిష్కరించటం అప్రస్తుతం ఇటీవలజరిగిన సంఘటనలు. పాకిస్తాన్ పైమన సైనికులు తిన్న ఎదురుదెబ్బ. చైనా మిత్రద్రోహం. కాశ్మీరియులు మనపక్షాన వుండటం. తూర్పుపాకిస్తాన్ లో వ్యతిరేకోద్యమం ఇండోనీసియాలో చైనా ప్రేరేపణపై సైనికతిరుగుబాటు యివన్నీ పాకిస్తాన్‌లో భుట్టో వర్గాన్ని బలహీనపరచడానికి ఉపకరిస్తయ్ దీన్ని ఇండియా పోత్సహించాలి

పాకిస్తాన్ లోజరిగే మార్పుల గమనించి మనం అమెరికా రష్యాల సలహాలను పాటించవలసిరావచ్చు రెండు దేశాల ప్రతిష్టకు భంగం వాటిల్లకుండా స్నేహాన్ని పెంపొందించుకునే ఏ పరిష్కారానైనా అంగీకరించవచ్చు ప్రత్యామ్నాయంగా కాశ్మీర్ విదేశాల దృష్టిలో పరిష్కరించినట్లు తృప్తి పరచటానికి సర్కస్ వంటి స్థితికల్పించవచ్చు దేమో చూడాలి అప్పుడు ఇండియాను యితరులు నిందించవీల్లేకుండాపోతుంది అలాగే నిర్యుద్ధిఒడంబడిక వీలౌతుందేమో పరిశీలించవచ్చుకూడా

ఏమైనా కాశ్మీర్ లో జనవాక్యం అర్థరహితం దీనికి మనం కేవలం చట్టబద్ధ వాదనలు చేయనక్కరలేదుకూడా ప్రజాస్వామ్యాన్ననుసరించి కాశ్మీర్ ప్రజల ఇచ్ఛకు అనుగుణంగా సుస్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పరచటమే నేటి కర్తవ్యం ఇలాంటి పైన ఇతరులకు మితంగా ఉండదు. సూర్యుడు పడమటి పొలాలో రష్యా సైనిక సహాయం జిబ్రాల్టర్ లో. హాంకాంగ్ లో. పనామా లో బ్రిటిష్ వారు క్యూబా వియత్నామ్. లాటిన్ అమెరికాలో అమెరికా వారు వున్నప్పుడు వారికి విమర్శించే హక్కు లేదు. చైనాతో వ్యాపారం కన్నా ఇండియాలో ప్రజాస్వామ్యం ముఖ్యమనేది పాశ్చాత్యులు గుర్తించాలి. అలాగే మనం ఎంతత్యాగం చేసినా. మన ప్రజాస్వామ్యాన్ని పెంపొందించుకునే విధంగా విదేశాంగ విధానాన్ని రూపొందించుకోవాలి లాభంలేదు.

(సమాప్తము)

చైనాపట్ల ఆఫ్రికాలో ప్రబలుతున్న ద్వేషం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 3

చైనా రాజకీయ ఆశయాలూ ఆఫ్రికాలో వాటిని పాటించడానికి కమ్యూనిస్టు చైనా అనుసరిస్తున్న కూర్గంమైన పాటు పద్ధతులూ, నిరాడంబరులయిన ఆఫ్రికన్‌లకు దిగ్భ్రాంతి కలిగించాయి.

మలావీ నాయకుడు డా. హాస్టింగ్ బండా తన దేశ ప్రజలను హెచ్చరిస్తూ "మనం తగిన జాగ్రత్త వహించకపోతే పాము కప్పలను మింగినట్టు చైనా మనల్ని కబళించివేస్తుంది" అన్నారు

సైగాన్ లోని మియామి రేడియో యిటీవల ఒక ప్రసారంలో, ఇతర దేశాల పౌరులకు సిద్ధాంతాల విషయంలోనూ, సైనికంగానూ శిక్షణయిచ్చి దేశాలలో విధ్వంసకచర్యలు జరపడానికి ఆ పౌరులకు అర్థికసహాయం చేసే చైనా వంటి దేశాలతో మన దేశం ఎట్టి సంబంధాలు పెంపొందించుకోవాలి అని పేర్కొన్నది.

ఐవరీకోస్ట్‌కు చెందిన శ్రీ హూఫోయెట్ బోయిగ్నే అబిజాన్ రేడియో ప్రసంగిస్తూ ఇతర దేశాల నాయకులు తన సిద్ధాంతాలకు తలొగ్గకపోతే ఆ దేశాలలో విప్లవం లేవదీయడం, లేక నాయకులను హత్య చేయించడమే కమ్యూనిస్టు చైనా విధానం" అన్నారు

ఆఫ్రికాలోని పత్రికలుకూడ యిదే విధమైనఅభిప్రాయాలను వెలిబుచ్చాయి "చైనా ఆఫ్రికా దేశాల బద్ధశత్రువు" అని "వెస్ట్ ఆఫ్రికన్ పైలటు" పత్రిక 1965 నవంబరు 26 సంచికలో వ్రాసింది "చైనా ప్రస్తుత దురాక్రమణ విధానం ప్రపంచ శాంతికి గొప్ప ప్రమాదం" అని సైరీయాలోని దినపత్రిక 'స్కెచ్' 1965 నవంబరు 19వ తేదీ సంచికలో వ్రాసింది

"చైనా అనుసరిస్తున్న కమ్యూనిజం రాజకీయపు ఎత్తుగడ" అని డోగోలోని లావెదిటీ డోగో పైప్ పత్రికలో ఒకలేఖ ప్రచురించబడింది

"చైనావల్ల యికముందు ఎవరూ మోసపోరని, చైనా మేకతోలు కప్పుకున్న తోడేలు" అని అందరికీ తెలుపనీ-సైరోలీలోని-డెయిలీ పేపర్ పత్రిక ఒక లేఖను ప్రచురించింది.

అలహాబాదునుండి పోటీచేయాలని ఇందిరకు విజ్ఞప్తి

అలహాబాద్ ఫిబ్రవరి 3 (పి.టి.ఐ)

అలహాబాదు నియోజకవర్గం నుండి లోక్ సభకు పోటీచేయవలసిందని అలహాబాదు జిల్లా కాంగ్రెస్ కమిటి కార్యదర్శి శ్రీ రామ్‌కిశోర్ శుక్లా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని కోరారు.

కరువుభత్యం పెంచాలని సచివాలయ సిబ్బంది అభ్యర్థన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 1

ఆంధ్రప్రదేశ్ సచివాలయం సిబ్బంది సంఘం, హైదరాబాద్ ఎన్ జి.ఓ.ల కేంద్రసంఘం కార్యవర్గ సభ్యులు నేడు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని కలుసుకుని ఒక విన్నపపత్రం సమర్పించారు

రెండు సంఘాల సంయుక్త సర్వసభ్య సమావేశంలో కరువుభత్యం పెంచాలని అర్థిస్తూ చేసిన తీర్మానాల ప్రతులను కూడా వారు ముఖ్యమంత్రికి సమర్పించారు.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు కూడా కేంద్ర ప్రభుత్వోద్యోగులతో సమానంగా కరువు భత్యం ఇవ్వాలని వారు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు

వియత్నామ్ సమస్యను ఎజెండాలో చేర్చాలని మండలి నిర్ణయం

సభ్యుల సంప్రదింపులకు వీలుగా చర్చ కాలనిర్ణయం లేకుండా వాయిదా

ఐక్యరాజ్యసమితి ఫిబ్రవరి 3 (పి టి ఐ)

భద్రతామండలి ఎజెండాలో వియత్నామ్ సమస్యను చేర్చించే విషయంలో అమెరికాకు అత్యల్ప మెజారిటీతో నిన్నరాత్రి విజయం లభించింది కాని ఆ తర్వాత భద్రతామండలి ఆ విషయంపై చర్చేమీ జరపకుండానే వాయిదాపడినది

ఈ అంశంపై భద్రతామండలి చర్చకు సమయమేదీ నిర్ణయించలేదు కాని సభ్యులు సంప్రదించుకోడానికి వీలుగా సమావేశాన్ని వాయిదావేయడం జరిగిందని తెలుస్తున్నది. ఈ సంప్రదింపులు పది పదిహేను రోజులవరకు సాగవచ్చునని అమెరికా వర్గాలవారు అన్నారు.

సాధారణ సమావేశం ఏర్పాటుచేసే విషయంపైన ఆ సమావేశంలో ఏయే దేశాలు పాల్గొనాలనే విషయంపైన ఒక అంగీకారం కుదిరినవెంటనే భద్రతామండలి సమావేశం కావచ్చునని ఇతర వర్గాలవారు అంటున్నారు

వియత్నామ్ సమస్యను ఎజెండాలో చేర్చాలన్న అమెరికా ప్రతిపాదనపై భద్రతామండలి మంగళవారం నాడు రోజంతా చర్చ జరిపినది. కాని తీర్మానాన్ని కోరికపై వోటింగ్‌ను వాయిదా వేసినది. మళ్ళీ మండలి నిన్నతిరిగి సమావేశమైనప్పుడు తీర్మానం ఈ అంశాన్ని ఎజెండాలో చేర్చడానికి అనుకూలాన్నిచ్చే ప్రతిపాదించినది. దీనితో ఆ అంశాన్ని ఎజెండాలో చేర్చడానికి అవసరమైన కనీస వోట్లు తొమ్మిది వచ్చేశాయి.

వోటింగు వివరాలు ఈ విధంగా ఉన్నాయి అనుకూలంగా 9. వ్యతిరేకంగా 7 రష్యాబల్గేరియా) తటస్థంగా వాలుగు (ఫ్రాన్స్, మాలీ, సైబీరియా, ఉగాండా)

చర్చసమయంలో అమెరికా ప్రతినిధి శ్రీ గోల్డ్‌బర్గ్‌కు పోలియట్ ప్రతినిధి ఫెడరెంకోకు మధ్య తీవ్రవాగ్వివాదం జరిగినది దానితో వియత్నామ్ సమస్యను ఎజెండాలో చేర్చినప్పటికీ భద్రతామండలి చానిపై పరిశీలనజరిపే అవకాశాలు తక్కువఅని భావిస్తున్నారు

ఎజండాను ఆమోదించిన తర్వాత సమావేశాన్ని వాయిదా వేయాలని తీర్మానించడం రాజీ సాధనకు గైకొన్న చర్యేనని ఆఫ్రికా వర్గాలవారు అన్నారు

ఇది అమెరికా పరువు దక్కించే చర్యగాను, మెజారిటీ అభిప్రాయానికి అనుగుణంగాను ఉన్నదని వారన్నారు.

గోల్డ్‌బర్గ్ ఆశాభావం

తర్వాత ఒక పత్రికా విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతు అమెరికా ప్రతినిధి గోల్డ్ బర్గ్ జెనీవా మహాసభ్యవారా వియత్నామ్ సమస్య పరిష్కారానికి భద్రతామండలి నిర్మాణాత్మకమైన కృషి చేయగలుగుతుందన్న ఆశాభావం ప్రకటించారు

వివరాలు ఆయన తెల్పలేదు. పైగా ఈవన్నీ సంప్రదించవలసిన విషయాలని అన్నారు

విమాన దళాధికారికి బహుమతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3

ఇటీవల జరిగిన పోరాటంలో "విర్ చక్ర"ను గెలిచిన ఫ్లయిట్ లెఫ్టినెంట్ ఎ. టి. కుర్ కు ఢిల్లీ పాలక వ్యవస్థ 8 000 రూపాయలు రొక్కం బహుమతిగా యిచ్చింది

ఫ్లయిట్ లెఫ్టినెంట్ కుక్ ఢిల్లీ వాస్తవ్యుడు. కలైకుండలోని మన వైమానిక కేంద్రం మీద దాడి జరపటానికి ప్రయత్నం జరగగా ఫ్లయిట్ లెఫ్టినెంట్ కుక్ ఎదుటివారి బలం అధికంగావున్నా లెక్కచేయక తీవ్రంగా పోరాడి ఆ ప్రయత్నం నిష్ఫలం చేయడానికి తోడ్పడుకుండా ఎఫ్. 86 సాబర్ జెట్ విమానాన్నొకదాన్ని కూడా నేలకూల్చారు

గుంటూరు లక్ష్మీకాంతం మరణం

హైదరాబాద్ ఫిబ్రవరి 3

తత్వవేత్త, పండితుడు, బహుగ్రంథ రచయిత శ్రీ గుంటూరు లక్ష్మీకాంతం గత మంగళవారం ఉదయం ఎలమంచిలిలో మరణించారు.

శ్రీ లక్ష్మీకాంతం వయస్సు 86సంవత్సరాలు విశాఖ జిల్లాలోని ఎలమంచిలి వారి జన్మస్థానం రైల్వేలో ఉద్యోగం చేసారు. 1934వ సంవత్సరంలో కావ్య కంఠవాసిష్ఠగణపతి మునిశిష్యులైన వారు, గణపతిముని జీవితచరిత్రను "నాయన" అనే గ్రంథంగా రచించారు, తత్వ మంత్ర భూగోళశాస్త్రాలపై పెక్కు గ్రంథాలు వ్రాసారు.

ముఖ్యమంత్రి ప్రకటన

(1వ పేజీ తరువాయి)

ఆర్థిక ఇబ్బందుల వెదురొక్కొంటున్న కారణం దృష్ట్యా ఇప్పటికిప్పుడు ఎట్టి చర్యలూ గైకొనే పరిస్థితిలోలేదు-అని శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలిపారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగులకు సహాయం విషయమై ప్రకటన చేయడానికి ముందు రాష్ట్ర ప్రభుత్వాల్ని సంప్రతించవలసి ఉండెనని కేంద్రం ఒప్పుకున్నదని కూడా ఆయన ప్రకటించారు.

ప్రస్తుతానికి పాస్ కమిషన్ సిఫారుసు అంగీకరించడం జరిగింది కాబట్టి జీవన వ్యయంలో 10 పాయింట్ల పెరుగుదల మేరకు కేంద్ర ప్రభుత్వోద్యోగులకు సహాయం మంజూరు చేయడం ఎట్లాగూ జరుగుతుంది

రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల ఉద్యోగులందరికీ ఒకే విధమైన వేతన పద్ధతిని ప్రవేశ పెట్టటానికిగాను దేశమంతటికీ ఒకే వేతన విధానాన్ని అనుసరించాలని ముఖ్యమంత్రి అన్నారు.

ఆయా ప్రాంతాలు, స్థలాలనుబట్టి కరువుభత్యంలో మార్పులుంటే ఉండవచ్చును. కాని రాష్ట్ర కేంద్రప్రభుత్వాల ఉద్యోగుల బేసిక్ వేతనాలుమాత్రం సమానంగా ఉండాలనే తమ అభిప్రాయపడుతున్నానని ఆయన అన్నారు.

ఉద్యోగుల అసలువేతనాలు అధికధరల కారణంగా తరిగిపోకుండా వేతనాల హెచ్చింపులాకుండా ఇతరచర్యలు గైకొనాలన్న తన అభిప్రాయాన్ని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు

ఉద్యోగులు తమ సంస్థలద్వారా పంపిణీచేసుకోవడానికి సిద్ధంగా ఉంటే తక్కువధరలకు ఆహారధాన్యాలు ఇతర వస్తువులు సరఫరాచేయడానికి ప్రభుత్వం సిద్ధంగాఉందనీ అయితే ఉద్యోగులు ఈ మానవపట్ల ఉత్సాహం చూపకపోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు.

ఈ విషయాలన్నిటిని దృష్టిలో పెట్టుకొని రెండవసారి శాస్త్రీయ సహాయం కోసం రాష్ట్రప్రభుత్వోద్యోగులుచేసిన అభ్యర్థనపై రాష్ట్రప్రభుత్వం పరిశీలన జరుపుతున్నదని ఆయన అన్నారు.

రాష్ట్రప్రభుత్వం ఇక్కడ ఉద్యోగులకు మంజూరుచేసిన తొలి శాస్త్రీయ సహాయం మదరాస్ మైసూరీ, కేరళ రాష్ట్రాల ప్రభుత్వాలు తమ ఉద్యోగులకు మంజూరు చేసిన సహాయంకంటే తక్కువేనని ముఖ్యమంత్రి అంగీకరించారు

అయితే అమ్మకంపన్ను విద్యుచ్ఛక్తి, కేంద్ర ఎక్సైజ్ సుంకాలవల్ల మదరాసీకు ఆదాయం ఎక్కువ అని ఆయన వాదించారు

ఏమైనా కేంద్రం నుండి అదిక సహాయంలభిస్తేతప్ప రాష్ట్రోద్యోగుల వేతనాలు హెచ్చించడానికి వీల్లేదని ముఖ్యమంత్రి స్పష్టీకరించారు.

సచివాలయంవద్దకు క్వారీ పనివారి ఊరేగింపు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 3

హాకీంపేట సమీపానకల 70 ఎకరాల భూమిలో రాళ్ళ త్రవ్వకానికి తాము వేలంపాడినప్పటికీ ఆ తరువాత మరెవరికో ఆ భూమిని అమ్మివేయడం జరిగినదనీ దానివల్ల తమకు అన్యాయం జరిగినదని కాబట్టి ఈ విషయాన్ని పరిశీలించి తమకు న్యాయం జరిగేట్టు చూడవలసినదిగా సుమారు 200 మంది కార్మికులు నేడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు ఈ కార్మికులు సచివాలయంవరకు ఊరేగింపుగావెళ్ళి విజ్ఞాపన పత్రం సమర్పించారు

అంతకుముందు తహసీల్ ఆఫీసుకూ కలక్టర్ ఆఫీసుకు కూడా వారు ఊరేగింపుగావెళ్ళి మెమొరాండం సమర్పించారు

వేలం అయిపోయిన తరువాత ఆ భూమిని మరొకరికి అమ్మారనీ, రాళ్ళత్రవ్వకానికి తాము ముందు చెల్లించిన సొమ్మును తిరిగి తీసుకోవలసినదిగా వారు చెప్పారనీ ఈ కార్మికుల ప్రతినిధులు చెప్పారు.

దీనివల్ల సుమారు నాలుగువేల మంది కార్మికులు ఉపాధి కోల్పోయారు.

ఎన్నోతరాల నుండి తాము ఈ వృత్తిలో ఉన్నట్టు కలక్టరుకు సమర్పించిన మెమొరాండంలో వారు పేర్కొన్నారు.

కేరళకు రాష్ట్రంనుండి మరో పదివేల టన్నుల బియ్యం రవాణా

హైదరాబాద్, ఫిబ్రవరి 3

(ఆంధ్రభూమి ప్రతినిధి)

ప్రధానమంత్రి విజ్ఞప్తిని పురస్కరించుకొని కేరళకు ఆదనంగా మరోపదివేల టన్నుల బియ్యం సరఫరా చేయాలని రాష్ట్రప్రభుత్వం నిశ్చయించింది

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ పత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ ఈ విషయం చెప్పారు

ఫిబ్రవరి నెలలో మనరాష్ట్రం నుండి మొత్తం 21 వేల టన్నులబియ్యం కేరళకు పంపడం జరుగుతుందని ఆయన చెప్పారు

గత డిసెంబర్ నుండి ఈ ఫిబ్రవరి అంతంవరకు ఆంధ్రప్రదేశ్ నుండి కేరళకు సరఫరా అయిన బియ్యం మొత్తం 75 వేల టన్నులవుతుందని కూడా ముఖ్యమంత్రి చెప్పారు.

దేశమంతటా వర్షాలు కురవకపోవడంవల్ల అన్ని ప్రాంతాలలో సూపంటలు పోయి బియ్యం దొరకడమే కష్టమైపోయింది ఈ పరిస్థితులలో కేరళలో కొరత ఏర్పడడం ఆశ్చర్యకరమైన విషయంకాదు. మిగులు ప్రాంతాలని పిలుచుకొంటున్న ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలలోకూడా పంటలు బాగా దెబ్బతిన్నాయి. ఈ సంవత్సరం పంటల బియ్యం మాత్రమే మన రాష్ట్రప్రజలకు సంపదేసేనట్టయితే. ఇక్కడ కూడా కేరళలో రేషనింగ్ క్రింద ఇస్తున్న తలసరికోటా కంటె ఎక్కువ ఇవ్వలేము అని కూడా ఆయన వివరించారు

పుష్పాలంకరణలో జపాన్ పద్ధతి ప్రదర్శన

నేటి నుండి నగరంలో ఏర్పాటు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 3

దేశంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొన్నప్పుడల్లా ఆ పరిస్థితిని తట్టుకోవడానికి అఖిల భారత మహిళాసభవారు తమ శాయశక్తులా తోడ్పడుతూ వచ్చారు

సైనికుల సంక్షేమనిధికి సంస్థ రాష్ట్ర ఉత్తరప్రాంత శాఖవారు వదివేల రూపాయలు ఇటీవల పేకరించాలని నిర్ణయించారు. పుష్పాలంకరణలో జపాన్ పద్ధతి ప్రదర్శనను ఏర్పాటు చేయవలసినదిగా ఆ శాఖవారు అభ్యర్థించినమీదట శ్రీమతి అనంతశాలాయిడ్ బృందంవారు రేపటి నుండి జూబ్లీహాలులో ఆ ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నారు. శ్రీమతి భానుప్రిన్సెస్ రేపు సాయంత్రం 6 గంటలకు ఈ ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేస్తారు. ఈప్రదర్శన మూడురోజులపాటు జరుగుతుంది

మహిళాసభ కార్యకలాపాలను శాఖకుమారి ఇందిరాదేవి ధన్‌రాజ్‌గిరి వివరించగా, ఈ పుష్పాలంకరణలోని కళారీతులను శ్రీమతి అనంతశాలాయిడ్ పత్రికావిలేకరులకు వివరించారు.

ఉప సభాపతులకు స్టేట్ మంత్రి హోదా

బోపాల్, ఫిబ్రవరి 3 యు ఎన్ ఐ

రాష్ట్రాల ఉప సభాపతులకు స్టేట్ మంత్రి హోదాతో సమానమైన వేతనం చెల్లించవలసిందని కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రప్రభుత్వాలకుప్రాసిన ఒక లేఖలో సూచించినట్టు తెలుస్తున్నది.

రాజధాని నగరంలో వున్నపుడు స్టేట్ మంత్రి హోదాలో వేతనం మెరుకు శాసనసభ